నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 3, ఏప్రిల్, 2024




## ఓటు హక్కు ప్రాముఖ్యత ను తెలియజేయడానికి 5 కే రన్




2లో

## ఉత్పత్తి ఫుల్...
# వసతులు నిల్



వసతుల కల్పనలో భూపాలపల్లి ముందంజ.సత్తుపల్లి వెనుకంజ

ఉత్పత్తి సాధనలో సత్తుపల్లి ముందంజ, భూపాలపల్లి వెనుకంజ

టెండర్ కాలపరిమితి పూర్తయినా నిర్మాణానికి నోచుకోని కార్మికుల కమ్యూనిటీ హాల్

హడావుడిగా ప్రారంభమైన క్వార్టర్స్

మూడేళ్ళుగా నిర్మాణాల కోసం ఎదురుచూస్తున్న పార్కు, కమ్యూనిటీ హాల్,మార్కెట్ స్థలాలు

సి అండ్ ఎం.డి కి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ ,కార్మికుల సంక్షేమం లేదని మండిపడుతున్న కార్మికులు

**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్:** ఉత్పత్తి సాధనలో సత్తుపల్లి సింగరేణి కార్మికులు ముందంజలో ఉంటున్నా, వారికి సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడుతున్నారు కార్మికులు.సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేస్తూ, ఉత్పత్తి, ఆదాయం, లాభాలలో సత్తుపల్లి ఓసిలను ముందంజలో నిలబెడుతున్న కార్మికులకు వసతులు కల్పించడంలో మాత్రం అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2వ పేజీలో...

## పాయపూర్ చెరువు ఆక్రమణపై జిల్లా అధికారయంత్రాంగం సీరియస్



2లో

కల్లూరు ఏప్రిల్02(సూర్య న్యూస్): మండలపరిధిలో పాయపూర్ గ్రామ రెవెన్యూ పరిధి పెద్ద చెరువు(ఊర చెరువు) శిఖం భూమి ఆక్రమణ పై జిల్లా అధికార యంత్రం సీరియస్గా తీసుకున్నట్లు సమాచారం. ఆ క్రమంలో ఇటీవల నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన చెరువు శిఖం భూమిని ఆక్రమించి పలురకాలుగా మట్టి తోల కాలుజరిపి మెరక భూమిగా తయారుచేస్తున్నారు.

సర్వేపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న సొసైటీ సభ్యులు, రైతులు

మలి విడతా కొనసాగిన సర్వే



2లో

### ప్రిసైండింగ్ అధికారులు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు.



### నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు

**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాసరావును తెలంగాణా గౌడ సంఘం గౌరవ అధ్యక్షుల డాక్టర్ బొల్లి కొండ శ్రీనివాస్ రావ్ గౌడ్ (ఆర్థో పెడిక్) , జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపేటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ప్రవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్సరమేష్ గౌడ్ , గోపా ఉపాధ్యాయులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్ , గౌడసంఘ నాయకులు కృష్ణ గౌడ్ , ఉపేందర్ గౌడ్ , పామర్తి నాగేశ్వరావు గౌడ్ , తోట వెంకటేశ్వర్లు గౌడ్ , ఎరకల కోటి గౌడ్ , ఆలూరి నరేందర్ గౌడ్ కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు . బార్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు .

## మట్టి తోలకం పై గ్రామస్తులు నిరసన
### కోదాడ-ఖమ్మం రహదారి పై రాస్తారాకో

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామంలో సర్వీస్ రోడ్డుకు మట్టి తొలకుండా ప్రవేట్ వ్యక్తులకు తొలుతున్నారని ప్రజలు అగ్రహించి జాతీయ రహదారి నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని పైనంపల్లి లో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణం పనులలో భాగంగా గ్రామంలో సర్వీస్ రోడ్డు కు మట్టి తొలకం పోవటం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అగ్రహించారు.మొన్నటి వరకు మట్టి లేదని సాకు చెప్పి పనులు జాప్యం చేసి, తీరా మట్టి దొరికిన తరువాత తమ సర్వీస్ రోడ్ల కు కాకుండా బయట వ్యక్తులకు తొలుతున్నారని అగ్రహించి కోదాడ-ఖమ్మం రహదారి పై రాస్తారాకో నిర్వహించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారులతో చర్చించి ఆందోళన విరమింపచేశారు.ఈ సందర్భంగా గ్రామసులు మాట్లాడుతూ... ఇప్పటికైనా వెంటనే సర్వీస్ రోడ్డుకు మట్టి ని తోలాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మట్టి బయట వ్యక్తులకు పంపించడం నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి తిరపయ్య, గోవర్ధన్,రేఖ, బద్రి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



నవోదయ ఫలితాల్లో ఆరో తరగతిలో సీటు సాధించిన బోనకల్ మండలం మోటమర్రి విద్యార్థిని మోదుగు సాహిత్య కు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత చదువుల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. నవ్య బోనకల్ లోని సెయింట్ మేరీస్ స్కూల్ లో ఐదవ తరగతి చదువుతోంది. విద్యార్థిని తండ్రి మోదుగు సుధీర్ బాబు బోనకల్ జెడ్పీటీసీగా, తల్లి లావణ్య కేజీబీవి విద్యాలయంలో హిందీ ఉపాధ్యాయురాలుగా పని చేయుచున్నారు. ఉత్తమ ప్రతిభను చాటి నవోదయ ఫలితాల్లో మోదుగు సాహిత్య కేంద్రీయ విద్యాలయంలో సీటు సాధించడం పట్ల టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కలకోట పిఏసీఎస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వర రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కాంగ్రెస్ యువ నేత బిపి నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య భద్రునాయక్, మండల విద్యా శాఖ అధికారి ఇందిరా జ్యోతి, సేయింట్ మేరీస్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓఆర్ఎస్ ప్రాణ రక్షక ద్రవం వడదెబ్బ నుండి రక్షించుకుందాం

**ఓ ఆర్ ఎస్ వాడుకుందాం**

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**





ఎండలు అధికమవుతున్న తరుణంలో వడదెబ్బ నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్లు అవగాహన కల్పించాలని ఆశా-డే సందర్భంగా మాటూరుపేట పిఎస్ లో ఏర్పాటుచేసిన ఆశా వర్కర్ల సమావేశంలో డాక్టర్ హెచ్ వీరబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండాకాలంలో వేడివల్ల చాలా మందిలో మైకం, భయం, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఓఆర్ఎస్ ప్రాణ రక్షక ద్రవమని, ఉష్ణోగ్రతలు పెరగడం వలన, వడదెబ్బ తగిలి అవకాశం ఉందని ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వ్యక్తి, లేదా ఇంట్లో ఉన్న వ్యక్తికి కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని అకస్మాత్తుగా జ్వరం రావడం. విపరీతమైన తలనొప్పి,అధిక చమట, దాహం, చమట పట్టకపోవడం, కండరాల నొప్పులు, బలహీనత ఇవన్నీ వడదెబ్బ లక్షణాలు ఉంటాయన్నారు. అలాంటప్పుడు పరిస్థితి మరి ఇబ్బందిగా ఉంటే దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్ళవలెను. ఈ ఎండాకాలంలో మంచినీళ్ల, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, పుచ్చకాయ తాజా పండ్లను, ఓ ఆర్ ఎస్ ఎక్కువగా తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఆశా కార్యకర్తలు ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామ పంచాయతీ లో అందు బాటులో ఉంటాయని, గ్రామాల్లో వచ్చే జ్వరం కేసులను అశ్రద్ధ చేయొద్దని ఒకటి రెండు రోజుల్లో జ్వరం తగ్గకపోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని వైద్యాధికారి తెలియ పరిచారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్స్ శరత్ బాబు, భాస్కర్ రావు, సుభాషిని, ప్రదీప్, కిరణ్ బాబు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**సత్తుపల్లి టౌన్,ఏప్రిల్ 2, సూర్య న్యూస్**



పారిశుద్ధ కార్మికులకు, పేషంట్ కేర్ , సెక్యూరిటీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణతో కలిసి ఆయన సందర్శించి పారిశుద్ధ కార్మికులతో మాట్లాడారు.అధికారులు తక్షణమే మేల్కొని కార్మికులకు పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రావలసిన జీతాన్ని కూడా వెంటనే మంజూరు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు, దామాల దయాకర్, వర్కర్లు యశోద, శ్రీనివాస్, రవి, కుమారి, మరియమ్మ, వెంకటరమణ, పద్మ , కాశీం బి , కృష్ణవేణి పాల్గొన్నారు.

# ప్రిసైండింగ్ అధికారులు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి





**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రం సింగ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్ తహశీల్దార్లు, అధికారులు ఉన్నారు.

# ఖమ్మం ఖిల్లా పై బి.జే.పి జెండా ఎగురవేస్తాం

## బిజెపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిలతో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు సాయి గణేష్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపి తాండ్ర వినోద రావు గెలుపు కోసం శ్రమించాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా, జనం రద్దీగా ఉండే ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించాలని కోరారు. బిజెపి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయోజనాల కోసం ఆ నిధులను వినియోగించుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థిగా బిజెపిని గెలిపిస్తే ఆ నిధులను జిల్లా ప్రజలకు ఉపయోగించవచ్చని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు సుమారు 1200 కోట్ల వరకు నిధులను కేటాయించిందని, వాటిలో ముఖ్యంగా ఖమ్మం నుండి హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలకు నేషనల్ హైవే లను ప్రకటించిందన్నారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఎప్పుడు ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటుందని దానికి నిదర్శనమే వెలుగుమట్ల స్థల బాధితులు తరఫున బిజెపి పోరాడి వారికి స్థలాలు కేటాయించిందని అన్నారు. అదేవిధంగా గొల్లపాడు లో స్థలాలు కోల్పోయిన బాధితులకు కూడా బిజెపి అండగా ఉండి వారికి వేరొక చోట స్థలాలను కేటాయించే వరకు పోరాడిందని అన్నారు. ఇవే కాకుండా సుమారు 25 ఏళ్ల క్రితం ఖమ్మం రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చి దానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 20 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించిందని వాటిని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని తెలిపారు. కరోనా వచ్చిన నాటి నుండి పేదలకు అందే రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, మరో రెండేళ్లపాటు అంటే ఆరేళ్లపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.

బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని , 400 సీట్లు వస్తాయని ఇప్పటికే అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. అయితే ఆ 400 సీట్లలో ఖమ్మం కూడా ఉండాలని దానికి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ 45 రోజులపాటు శ్రమించి శక్తి కేంద్రాల ఇన్చార్జిలు పనిచేస్తే బిజెపి ఖమ్మం జిల్లా సీట్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా లో పుట్టిన బిడ్డగా ఇక్కడ సమస్యలు పూర్తిగా తనకు తెలుసని తను ఎంపీగా గెలిపిస్తే పెద్ద ఎత్తున నిధులు ఖమ్మం కు తీసుకొని వస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఖమ్మం జిల్లా బిజెపి నుండి ఒక్క అవకాశం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు.

తను ఎంపీగా గెలిస్తే తను మాత్రమే గెలిచినట్లు కాదని జిల్లాలో ఉన్న ప్రజలంతా ఎంపీగా గెలిచినట్లేనని అన్నారు. ఎన్నికలకు సమయభావం తక్కువగా ఉందని శక్తి కేంద్రాల ఇన్చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి అందిస్తున్న పథకాల గురించి వివరించాలని సూచించారు.

అసెంబ్లీ ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తన పాలనలో కొత్త చరిత్రను లిఖించారని అన్నారు. గత పదేళ్లగా 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అనే నినాదంతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వినర్ అల్లిక అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, మరియు 1టౌన్ అధ్యక్షులు పిల్లమర్రి వెంకట్, 2టౌన్ అధ్యక్షులు తాజ్నోత్ భద్రం, సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధులు వెంకటనారాయణ, వీరవెల్లి రాజేష్, ఏపురి నాగేశ్వరావు, మరియు ఇతర రాష్ట్ర జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.





## సింగరేణి ప్రాథమిక వైద్యశాలలో ఆశ కార్యకర్తలకు కనీసం సౌకర్యాలు కల్పించాలి..



### సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్2) చేయలేని ప్రాథమిక వైద్యశాల పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బిఎస్పిలో మండల అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి పీహెచ్సీ పరిధిలో ఆశాడే నిర్వహించేటప్పుడు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని ఇబ్బందులు పడుతూ పక్క ఇండ్లలో అడుక్కొని కూర్చోవాల్సిన పరిస్థితి వస్తున్నదని, అధిక ఎండ ఎండాకాలం కావడంతో చెట్ల కిందనే కూర్చుంటున్నారని వారికి సరిపోను టెంట్ ఏర్పాటు చేయాలని,మంచి నీరు సమస్య లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ మధ్యకాలంలో వడదెబ్బకు ఒక ఆశ వర్కర్ అనారోగ్యం పాలు అయిందని యాక్సిడెంట్లో ఒకరు చనిపోయారని ఇలాంటి సమస్యలు రాకుండా ఆశా కార్యకర్తలనున కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సీనియర్ కార్యదర్శి జంగా కళ్యాణి సుజాత ఉమా అచ్చమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



### ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పైన ఉన్న సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, దుద్దుకూరి వెంకటేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దొంతి జ్వాల గౌడ్, చావ కిరణ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరు గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, రుద్ర గాని. మాధవ, వాళ్ళాలా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కరించాలి



### సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 2, సూర్య న్యూస్

పెయింటింగ్ వర్కర్స్ కమ్యూనిటీ హాల్ స్థలం కేటాయింపు కోసం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను క్యాంపు కార్యాలయంలో కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని, కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని పెయింటింగ్ వర్కర్స్ వినతి పత్రాన్ని అందించారు.

## ఇఫ్తార్ విందు కు హాజరైన మంత్రి తుమ్మల

### ఖమ్మం (సూర్య బ్యూరో)

టి.ఎన్.జీ. ఓ ఫంక్షనల్ హాల్ నందు ఖమ్మం ముస్లిం యువత ఏర్పాటు చేసిన ఇఫ్తార్ మరియు విందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి అందరూ కలిసి ఈ ఉపవాస కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముస్లిం ఇతర మైనారిటీ పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు






## అగ్నికి ఆహుతైన పూరిండ్లు

### కట్టుబట్టలతో మిగిలిన వృద్ధులు
### ఆధారాలన్నీ అగ్నికి ఆహుతి
### షార్ట్ సర్క్యూట్ వల్లనే పూరిండ్లు దగ్ధమన్న గ్రామస్తులు

### సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ధరావత్ పోతా నాయక్ కు చెందిన రెండు పూరీళ్లు మంగళవారం అగ్నికి ఆహుతయ్యాయి. కుమారుడి ఇంటి నుండి వెలుతురు కోసం ఏర్పాటు చేసుకున్న కరెంటు తీగ వద్ద షార్ట్ సర్క్యూట్ జరగటంతో ప్రమాదం జరిగిందని, సుమారు రూ.60వేల ఆస్తి నష్టం జరిగినట్లుగా బాధితుడు తెలిపారు. సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఎక్కువ మొత్తంలో ఆస్తి నష్టం జరగకుండా కాపాడినట్లుగా గ్రామస్తులు తెలిపారు. అగ్ని ప్రమాదంలో ఆధార్, రేషను, పెన్షన్ కార్డులతో సహా గ్యాస్ బుక్కు, పాసు పుస్తకాలతో పాటు రూ.పదివేల నగదు దగ్ధమైనట్లు గా పోతానాయక్ వాపోయారు.



## సార్ మాకు న్యాయం చేయండి..

### మంత్రి తుమ్మలకు వినతి పత్రం ఇచ్చిన బాధితులు

### ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

ఇటీవల ప్రభుత్వం ద్వసం చేసిన స్వాతంత్ర సమరయోధులు స్థలాలనుపై పరిశీలించి న్యాయం చేయాలని వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి తుమ్మలకు వారి బాధలు విన్నవిస్తూ..గత ప్రభుత్వంలో అర్బన్ మండలంలోని 8వ డివిజన్ పరిధిలోగల వై ఎస్ ఆర్ నగర్ లో గల సర్వే నెంబర్ 37 లోని 439 ప్లాట్లుగా ఏర్పాటు చేసి 2005 సమత్సరంలో స్వాతంత్ర సమరయోధులకు ఒక్కరికి 144 గజాల చొప్పున ఇచ్చియున్నారు.అట్టి స్థలాలను పట్టా దారులు వారి అవసరాల నిమిత్తం విక్రయించిన వాటిని మేము కొనుగోలు చేశామని తెలిపారు.నీళ్లు, విద్యుత్ సౌకర్యం లేక అట్టి స్థలాలలో ఇళ్ళు నిర్మించుకోలేక కొందరు పునాదులు నిర్మించుకున్న,ఇంకొందరు చిన్న షెడ్లు నిర్మించుకున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు.ఇటీవల పోలీస్ బందో బస్తు నడుమ వాటిని జేసీబీ ద్వారా ప్రభుత్వ అధికారులు ద్వాసం చేసారని,మేము ఆర్థికంగా నష్టపోతున్నామని మంత్రి తుమ్మల తెలిపారు.బడుగు బలహీనులమైన మేము ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదు,ఎవరి స్థలాలను మేము కబ్జా చేయలేదని,తిని తినక అంతో ఇంతో కూడకట్టుకొని మేము కొనుగోలు చేసిన సమరయోధులు స్థలాలను పరిశీలించి మాకు న్యాయం చేయగలరని కోరుతూ స్థానిక కార్పొరేటర్ సైదులతో కలిసి మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



## పుట్టినరోజు పురస్కరించుకొని మైక్ సెట్ అందజేత

### వైరాసూర్యమేజర్ న్యూస్:

ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నటువంటి వారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి మంచి జ్ఞానాన్ని ఆర్జించారని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా మండలం ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజినబోయిన రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజినబోయిన రామకృష్ణ అభ్యర్థన మేరకు పాఠశాలకు మైక్ సెట్ బహూకరిస్తున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడినారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖానాపురం గ్రామానికి నా చిన్ననాటి నుండి ఎంతో అనుబంధం ఉందని మా తండ్రి వెంకట్ రెడ్డి గారు ఈ గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలు అందించారని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అంటే తనకు ఎంతో ఇష్టమని వారి అభివృద్ధికి తాను సహకరిస్తానని తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేటి తరానికి ఆస్తులు ఇవ్వలేకపోయినప్పటికిని వారిని ఉన్నత చదువులు చదివించడంతో వారి అభివృద్ధికి భావి భారత నిర్మాతలు అవుతారని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు బాధ్యులు తాటికొండ రాము, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్కే. జరీనా, బి.రాము, వి. బిక్షరావు, గ్రామస్తులు షేక్ మౌలాలి, షేక్ ఖాదర్ బాబా, షేక్ హీన, తోట నాగమణి, తాజుద్దీన్ తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు డాక్టర్ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించినారు.



## లారీ ఢీకొని వ్యక్తి మృతి

### సత్తుపల్లి టౌన్, సూర్య న్యూస్

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని తాళ్లమడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వేంసూర్ మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి పెద్ద మాధవరావు (48) తాళ్లమడ గడ్డి కొనుగోలు నిమిత్తమై ట్రాక్టర్ కి లోడ్ కట్టుకొని, ఆకలి సమయం కాగానే దగ్గర లో ఉన్న హోటల్ నందు భోజనం చేసి రోడ్డు మీద కు వచ్చిన నిమిషాల్లోనే సత్తుపల్లి నుంచి అశ్వరావుపేట వైపు వెళుతున్న కంటైనర్ గడ్డి ట్రాక్టర్ ను ఢీకొనడంతో మాధవరావు అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ,పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తుక్కుగూడ రాహులుగాంధీ సభను విజయవంతం చేయాలి

**-బలరాం నాయక్ మెజార్టీ గెలుపు కోసం కృషి చేయాలి.**
**-మహబూబాబాద్ పార్లమెంటరీ సమన్వయ సమావేశం**
**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో మంగళవారం మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని నర్సంపేట, మొహబాద్, పినపాక, ములుగు, డోర్నకల్ భద్రాచలం అశ్వరావుపేట మొత్తం ఏడు నియోజకవర్గాల శాసన సభ్యుల సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 6న హాజరయ్యే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ సభను విజయవంతం చేసేందుకు పార్లమెంటరీ నియోజకవర్గములోని ప్రతి గ్రామపంచాయతీ నుండి ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని,పార్లమెంటరీ మహబూబాబాద్ అభ్యర్థి బలరాం నాయక్ మెజార్టీ గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ప్రోత్సహించి ప్రచార నిర్వహించేందుకు పార్లమెంటరీ నియోజకవర్గ ప్రతి శాసనసభ్యుడు పోలింగ్ జరిగేంతవరకు కృషి చేయాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్లు పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు సోనియా ఇచ్చిన హామీ మేరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసంతో అభిమానంతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు గత ప్రభుత్వం చేసిన కింది నుంచి పై దాకా అవినీతి, అక్రమాలు ఆర్థిక దోపిడీ తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయి ఉందన్నారు. ఇట్లాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వంద రోజుల్లో సాధ్యం కాకపోయినప్పటికీ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రివర్గం కృషిచేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పట్టుదలతో కంకణ బద్ధులై ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రాష్ట్రం యావత్తు గ్రామం నుండి రాజధాని వరకు ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని, రాజీవ్ ఆరోగ్య పథకం రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని పొందె విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచిందని తెలిపారు. అంతేకాక ఇటీవలనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందే విధంగా పథకం అమలు చేసిందని, రూ 500 లకే గ్యాస్ పథకాన్ని సైతం అమలు పరిచిందని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న అర్హత ఉన్న పేద ప్రజలకు ఇల్లు నిర్మించుకునేందుకు రూ 5 లక్షల ఆర్థిక సహాయం సైతం ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఈ ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల అండదండలు ఉండాలని ఇందుకు పార్లమెంటరీ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలిపించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని శక్తివంతంగా బలోపేతం చేసేందుకు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు శక్తిని ఇవ్వాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల విధ్వంసం వల్ల విచ్చలవిడి ఆర్థిక దోపిడీ వల్ల విద్యుత్ శక్తి లోపాలు అనేక బయటపడ్డాయన్నారు. రైతుల పంట పొలాలు కాపాడటం కోసం విద్యుత్ శక్తి కొనుగోలు చేసి రైతుల పంట పొలాలను కాపాడుతున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రైతు బంద్ పథకాన్ని 92.3% జమ చేసామని తెలిపారు. రైతు పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదల వల్ల వచ్చే నష్టాన్ని నివారించి రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రజలకు చేరువుగా ఉండే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండలుగా ఉండి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జార ఆదినారాయణ, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పో దెం వీరయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లం సూర్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, టిపిసిసి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రముఖ కూరగాయల వ్యాపారి జానీ సాబ్, సిరిమల్లె రాజు, కంచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమిత్ కోరి, ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భోగానంద కిషోర్ , సిహెచ్ వెంకన్న సార్, కాంగ్రెస్ నాయకులు గోచికొండ సత్యనారాయణ, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు కటకం వరలక్ష్మి, జిల్లా మహిళా నాయకురాలు గోచికొండ శ్రీదేవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప, పట్టణ నాయకురాలు మేదరినిర్మల, సిహెచ్ వెంకన్న సార్, గడ్డం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు

**–సైబర్ వారియర్స్ కు ఫోన్లు,సిమ్ కార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ**





కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – సైబర్ బాధితులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు, సిమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 28 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు. సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు. సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ, ఎన్ సిఆర్ పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు. కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ జితేందర్, సైబర్ సెల్ సభ్యుడు శ్రావణ్ , సైబర్ వారియర్స్ పాల్గొన్నారురి

# స్వల్పంగా పెరిగిన టన్ను పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–పామాయిల్ టన్ను ధర స్వల్పంగా పెరిగింది. మార్చి నెల కు గాను టన్ను పామాయిల్ గెలలు ధరను ఆయిల్ ఫెడ్ అధికారులు ప్రకటించారు. మార్చి నెలకు గాను టన్ను గెలలు ధర రూ.14,174 లు గా ప్రకటించగా గత నెల టన్ను గెలలు ధర రూ.13,135లను పోల్చితే టన్ను కు అదనంగా రూ.1,039 లు స్వల్పంగా పెరుగుదల కనిపిస్తుంది. గత నవంబర్ నెల నుండి పామాయిల్ గెలల ధర స్వల్పంగా ప్రతీ నెల పెరుగుతూ వస్తున్నాయి. దీంతో పామాయిల్ సాగు చేసే రైతులు కాస్త ఊరట చెందుతున్నారు.



## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు హాజరైన మండల నాయకులు

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపి నామ నాగేశ్వరరావు, జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యులు వద్ధిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ తాత మధు తదితరులు హాజరు అయ్యారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నామ నాగేశ్వర రావు గెలుపు కొరకై నిర్వహించిన ఈ సమావేశంలో అశ్వారావుపేట ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, నియోజక వర్గ నాయకులు వగ్గేల పూజ, నారం రాజశేఖర్, సత్యవరపు సపూర్ణ, మోటూరి మోహన్, కృష్ణ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి




**–జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే తాటి వినతి**

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రం కొత్తగూడెం వెళ్ళిన తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాతావరణ శాఖ రానున్న మూడు నెలలు ఎండ తీవ్రత చాలా అధికంగా ఉంటుందని చెప్తున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన సెంటర్‌లలో మంచినీటి చలివేంద్రాలు, రాగి జావ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నారం రాజశేఖర్, మోటూరి మోహన్ తదతరులు తాటితో పాటు ఉన్నారు.

# ఎండ తీవ్రత గురి కాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ఎండ తీవ్రత గురి కాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సూచించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశంమందిరం లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ అన్ని మండలాల్లోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందువల ఆసుపత్రుల్లో అత్యవసర మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలు ఎండ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, పని వేళలు ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున వేసవిలో పాటించాల్సిన అంశాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను సిద్ధం చేయాలని చెప్పారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జనసాంద్రత ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. వ్యవసాయ కార్మికులు, హమాలీలు వడదెబ్బకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని మంచినీరు అందించాలని షెడ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 17వ తేదీన భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అని వచ్చిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లకు వడ దెబ్బ తగిలినప్పుడు తీసుకోవలసిన ప్రథమ చికిత్స పై శిక్షణ తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వకూడదని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వడదెబ్బ కు సంబంధించి మరణాలు నమోదుకు, విచారణకు మండల మెడికల్ ఆఫీసర్, తాసిల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ తో కూడిన కమిటీనిఏర్పాటు చేశారు. ఈ కమిటీ ప్రతి రోజు సంబంధిత నివేదికలు అందజేయాల్సిందేగా ఆదేశించారు.జ్యూస్ విక్రయ క్రంద్రాల వద్ద ఉపయోగించే ఐస్ నాణ్యతను తనిఖీ చేయాలని ఆహార భద్రత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ విద్య చందన, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, డిఎం అండ్ హెచ్ ఓ శిరీష, వైద్య కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశు సమర్థిక శాఖ పురందేశ్వర్, డీఈవో వెంకటేశ్వర చారి, డాక్టర్ మధువన్, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ సుకృత, డాక్టర్ రాజేష్, మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటు వజ్రాయుధం




టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఓటు వజ్రాయుధమని మహిళా సమైక్య సభ్యులు మంగళవారము గ్రామాలలో ప్రజలకు తెలిపామన్నారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు టేకులపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న సర్ఫ్ మహిళా సమాఖ్య సభ్యులందరూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కులేని వారి అందరికీ ఓటుహక్కు కల్పించే విధంగా ప్రచారం చేయడం, అలాగే ఓటు యొక్క ప్రాముఖ్యతను ప్రతిఒక్కరికి వివరించి, ప్రతిఒక్కరూ వినియోగించుకునే విధంగా కృషి చేయాలని మహిళా సమాఖ్య సభ్యులు తీర్మానం చేయడం జరిగిందన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితీగా భయం లేకుండా కులమత బేధం లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని సభ్యులందరూ ముక్తకంఠంతో ప్రజలను కోరారు. టేకులపల్లి గ్రామపంచాయతీపరిధిలో మండల పరిషత్ పంచాయతీ అధికారి గాంధీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిసిలతో పాటు వివోఏలు గౌసియా, పావని, అనిత, రజిత ,గ్రామ సమాఖ్య ప్రతినిధులు, మండల పరిషత్ అధికారులు గ్రామ సెక్రెటరీ, అంగన్వాడి టీచర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మలపల్లిలో విప్లవ వీరుడికి ఘన నివాళులు



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామం గౌడసంఘం అధ్యక్షులు నలమాసు శంకర్గౌడ్ ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314 వర్ధంతిని పూలమాలలు వేసి ఘనంగా మంగళవారం నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, నల మాసు శంకర్ గౌడ్, బుర్ర ధర్మయ్య గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. పాపన్న ఆశయాలను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యాసారపు నరసయ్య గౌడ్, కోరుకొప్పుల వెంకన్నగౌడ్, బొమ్మెర ప్రసాద్ గౌడ్, బుర్ర మోహన్ రావుగౌడ్, వల్లాల రామారావుగౌడ్, యాసారపు జానయ్యగౌడ్, మొగలగాని రాజుగౌడ్, నలమసు మల్లేశంగౌడ్, బండి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పనిస్థలాల్లో సేఫ్టీతో పనిచేసేలా కృషి చేయాలి

– ఐఎన్టియుసి ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమంలో హెచ్ఓడి మురళి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణిలో పనిచేసే ఉద్యోగులు పని స్థలాలలో సేఫ్టీతో పనిచేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని జి.కే.ఓ.సి.పి, హెచ్.ఓ.డి, మురళి తెలిపారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆధ్వర్యంలో జి.కే.ఓ.సి.పి, హెచ్.ఓ.డి, మురళితో ఐఎన్టియుసి ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.కే ఓసిపి, హెచ్.ఓ.డి, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ గోపు కుమార్స్వామికు, ఫిట్ ఫిట్ కమిటీ నాయకులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, కార్మికుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్ని శలు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ సీనియర్ నాయకులు ఆల్బర్ట్, సదానందం, జే.రాజేశ్వరరావు, ఐఎన్టియుసి నాయకులు, కృష్ణమోహన్, భీముడు, కనకంకుమార్, సకినాల సమ్మయ్య, రామారావు, పోశం శ్రీనివాస్, రాజశేఖర్, విప్లవ్, ఎం.రాజేశ్వరావు, వెంకటస్వామి, శ్రీనివాస్, వసంత్కుమార్, బొక్క శ్రీనివాస్, దుర్గాసింగ్, ఎండి.గౌస్, లక్పతి, నరసింహారావు, పిట్ట శ్రీనివాస్, రాజేందర్ ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

– ఎంపీడీవో మహాలక్ష్మి..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – ఓటు హక్కుపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఓటుహక్కుపై ర్యాలీ చేసి ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలలో ఓటు హక్కు వినియోగం, ప్రాధాన్యత పై చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామభద్రయ్య, కార్యదర్శి షేక్ ఖాదర్ మీయా, సెర్ఫ్ సీసీలు జ్యోతి, శ్రావణి,నిర్మల, వివోఏలు, మహిళా సంఘాలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అదిగమించిన కొత్తగూడెం ఏరియా



**– జీఎంకు అభినందనలు తెలిపిన ఐఎన్‌టియుసి నాయకులు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో 2023-2024 ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఆల్ టైం రికార్డ్ 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా జీఎం ఆఫీస్‌లో ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఐఎన్టియుసి నాయకులతో కలిసి జనరల్ మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగులకు సూపర్వైజర్లకు, అధికారులకు, డిఎల్ఆర్ కార్మికులకు అందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగూడెం ఏరియాకు నిద్దేశించిన లక్ష్యం సాధించినందుకు గాను కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరికి స్వీట్స్, ప్రోత్సాహకాలు, అందించాలని, రాబోయే రోజులలో లక్ష్యసాధనలో మరింత కృషి చేయాటానికీ మెమెంటోస్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, ఆల్బర్ట్, గుత్తుల సత్యనారాయణ, కాలం నాగభూషణం,జే.రాజేశ్వరరావు, చెన్నకేశవరావు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎం.రామారావు, ఎండి సత్తార్ పాష, కే.నటరాజ్, గాజె బాలాజీ, (సాగర్) సంగారావు, భీముడు, జల్లి కిరణ్, అశోక్, బిక్షపతి, రిషికేశ్వర్ సకినాల సమ్మయ్య, కొమురయ్య, మంగ రమేష్, కరుణాకర్, లెనిన్ బాబు, మల్లికార్జున్,శంకర్, డి శ్రీనివాస్, వై శంకర్, రంగినేని వెంకటేశ్వర్లు, గజ్జి శ్రీనివాస్, ఐ.వి.రెడ్డి, కిరణ్ పొట్టి, రామ, నగేష్. జె శ్రీనివాస్, సునీల్, నాగేశ్వరరావు, ప్రభాకర్, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండలం మొక్కంపడు తండా గ్రామంలో మంగళవారం వడదెబ్బకు గురై ఒక మహిళా మృతి చెందింది. బానోత్ చందు భార్య బానోత్ వినోద (40) ఇంట్లోనే వడదెబ్బకు గురై మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు సంతోష్, భావసింగ్‌లు ఉన్నారు. నిరుపేద కుటుంబమైనా వినోద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉపాధి హామీ కూలీలపై అధిక పని భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

**– దండి రాములు**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండి రాములు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ నిధులు కేటాయించకుండా ఉపాదా మీ చట్టాన్ని నిర్వహిస్తూ ఉపాధి హామీ కూలీలపై అధిక పని భారం మోపుతుందని అన్నారు. గతంలో ఉన్న పాత రేటు రూ 272 లకు అదనంగా రూ 28 లు కలిపి ఇస్తున్నామని చెబుతుందని ఉపాదాని కూలీలపై ప్రతి ఒక్క ఉపాదామి కూలీలపై రెండు మీటర్ల పని భారం అధికంగా చేయిస్తుందన్నారు. ఏప్రిల్ నెలలో ఎండలను దృష్టిలో ఉంచుకొని 20% పనివారం తగ్గించేదని మే నెలలో 30% తగ్గించేదని కానీ ఈ విధానాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి పాదా మీ కూలీలకు రూ 300 లు ఇస్తున్నామని మాట్లాడటం కరెక్ట్ కాదని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కావలసిన కనీస సౌకర్యాలు గడ్డపారలు టెంట్లు మెడిసిన్ బాక్స్ వాటర్ 5 కిలోమీటర్లు దాటితే సగం చార్జీ ఇచ్చేదని కానీ ఈ బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇవ్వకుండా రద్దు చేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధి చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు రాబోయే ఎంపీ ఎలక్షన్లలో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# కిరణ్ ఆశయ సాధనకై పోరాడుదాం

**–ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**

మణుగూరు,సూర్య (మేజర్‌న్యూస్) – కిరణ్ ఆశయ సాధన కోసం పోరాడుదాం అని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. ఏప్రిల్ 5 వరకు కిరణ్ సంతాప సభలు నిర్వహించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మణుగూరు లోని అంబేద్కర్ సెంటర్ ఆటో కార్మికుల అడ్డా వద్ద కిరణ్ సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ క్యాన్సర్ బారిన పడి మార్చ్ 21న హైదరాబాదులోని ప్రగతి నగర్‌లో తన స్వగృహంలో అమరులయ్యారని అన్నారు. కిరణ్ దోపిడీ, పీడనలు లేని సమ సమాజం కావాలని కలలు కన్నాడని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై, కార్మికుల సమస్యలపై, ముఖ్యంగా ఆటోరంగ కార్మికుల



సమస్యలపై పోరాడే వారన్నారు. ఆటో రంగ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలకు అడ్డాలు చూపించాలని తదితర సమస్యలపై పోరాడే వారన్నారు. కరోనా సమయంలో ఆటోలు నడవక ఫిట్నెస్ చేయించుకోకపోతే ఫిట్నెస్ డేట్ అయిపోయిన తర్వాత నుండి రోజుకు రూ 50 లు చొప్పున ఫైన్ కట్టి ఆటోలు ఫిట్నెస్ చేయించుకోవాలని ప్రభుత్వం చెప్పినప్పుడు, ఆటో కార్మికులు దయనీయ పరిస్థితుల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు కిరణ్ అన్న ఆటో కార్మికులకు వెన్నుదన్నుగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో సంఘాలను ఏకం చేసి ఫైన్ కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి విజయం సాధించి రాష్ట్రవ్యాప్త ఆటో కార్మిక కుటుంబాలకు అండగా నిలిచాడన్నారు. హైదరాబాదులో ఆటో కార్మికులకు ఇంటి స్థలాలకై పోరాడి విజయం సాధించి ఇంటి స్థలాలు ఇప్పించాడన్నారు. కిరణ్ మరణం విప్లవోద్యమానికి, కార్మిక ఉద్యమానికి తీరని లోటుని,కిరణ్ అన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ. రవికుమార్, ఎస్ కే సలీం పాషా, జె.రాజు, ఏ.మహేష్, ఎం.సారయ్య, జి.శివ, జి.రాజేష్,టి. రాము, పి.సునీల్ కుమార్, ఎండీ.సోయల్, కే.విజయ్, ఎస్ కే . సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5,6 దశల్లో తగ్గిన విద్యుత్ ఉత్పత్తి

పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా పాల్వంచలోని కొత్తగూ డెంథర్మల్ పవర్ స్టేషన( కేటీపీఎస్ ) 5,6వ దశల్లో 2023 -2024 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి గ ణనీయంగా తగ్గింది. 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలి గిన కేటీపీఎస్ 5,6 దశల్లో 2022-20 23 ఆర్థిక సంవత్సరంలో 71 91. 68 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరగగా ఈ ఏడాది 2023 -2024 లో 68 28. 334 మిలియన్ యూనిట్ల విద్యుత్తు మా త్రమే ఉత్పత్తి చేసింది. ఈ కర్మాగారం లో గత ఏడాది 82.10 పి ఎల్ ఎఫ్ నమోదు కాగా ఈ ఏడాది 77.74 శాతం పిఎల్ఎఫ్ నమోదయింది. ఈ కర్మాగారంలో అత్యధిక బొగ్గును వి నియోగించారు. అయితే అత్యధికంగా బ్యాట్ డౌన్ల కారణంగా యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని కర్మాగార చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు తెలిపారు.



# విద్యుత్ ఉత్పత్తిలో కేటీపీఎస్ రికార్డు

**–విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానం**

పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాలోని పాల్వంచలో గల కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్)7వదశ కర్మాగారం వి ద్యుత్ ఉత్పత్తిలో రికార్డు సృష్టించిం ది. దేశంలోని 800 మెగావాట్ల వి ద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఈ కర్మా గారం విద్యుత్ ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది. దేశంలోని ఒరిస్సా రాష్ట్రంలో గల గారపల్లి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మొదటి స్థానంలో నిలువగా 6011. 27 68 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసిన కేటీపీఎస్ 7వ దశ రెండవ స్థానంలో నిలిచింది. ఈ కర్మాగారం 2020లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించగా మొదటి ఏడాది దేశంలోనే ప్రథమ శ్రేణిలో నిలోగా రెండేళ్ల తర్వాత మరో రికా ర్డును సొంతం చేసుకుంది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) లోను మెరుగైన రికార్డును నమోదు చేసుకోవడం విశేషం. ఈ కర్మాగారం 85.54 శాతం పిఎల్ఎఫ్ ను నమోదు చేసుకుంది. ఉమ్మడి తెలుగు



రాష్ట్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కేటీపీఎస్ 7వ దశ ప్రథమ స్థాయిలో నిలవగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ లో దేశంలో రెండో స్థానాన్ని సాధించింది. కర్మాగారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత రెండోసారి ఆయిల్, బొగ్గు వినియోగంలోనూ రికార్డు నమోదు చేసుకుంది. విద్యుత్ ఉత్పత్తి ప్రారం భించిన తర్వాత కేవలం ఏడు సార్లు మాత్రమే ఈ కర్మాగారం ట్రిప్ అయి నట్లు అధికారులు ప్రకటించారు. అత్యధిక సమయం విద్యుత్ ఉ త్పత్తిని చేసిన కర్మాగారంగా కూడా 7వ దశకు రికార్డు వచ్చింది ఈ కర్మాగారంలో అత్యధికంగా 94.52 శాతం యూనిట్ పని చేసింది. కేటీపీఎస్ రికార్డు సాధించిన నేపథ్యంలో కేటీపీఎస్ కార్మిక సంఘాల నాయకులు ఇంజనీర్ల సంఘాల నాయకులు మంగళవారం కర్మాగార చీఫ్ ఇంజనీర్ పి వెంకటేశ్వరరావు ను కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఈ కర్మాగారం జాతీయస్థాయిలో మొదటి స్థానాన్ని సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ కార్యదర్శి బట్టు హరీష్, బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్ అనిల్ కుమార్ , టెక్నికల్ డీఈ శేఖర్, ఏడిఈ రఘు, ఏఈలు విజయ్ కుమార్ ,జగ దీష్ ,రాణా ప్రతాప్, కిరణ్, లింగ య్య, కిషోర్, రామ్ సింగ్, వంశీకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.



# ఈవీఎం కనెక్షన్‌పై అవగాహన ఉండాలి

**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**








పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) -మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. శిక్షణ తరగతులలో ఈవీఎం పరికరాల పనితీరును పీఓ,ఏపీఓ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల సిబ్బందికి డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా పోలింగ్ రోజున పూరించాల్సిన 17సీ, పీవో డైరీ, పీవో రిపోర్టులతో పాటు ఈవీఎం కనెక్షన్ మీద స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా ఎన్నికల సిబ్బంది వ్యవహరించాలన్నారు. నిర్వహిస్తున్న మొదటి శిక్షణా కార్యక్రమానికి కొత్తగూడెం నకు 275 మంది, అశ్వారావుపేటకు 264 మంది, ఇల్లందునకు 225 మంది, పినపాకకు 260 మంది భద్రాచలంనకు 209 మంది మొత్తం 1233 మందికి గాను 48 మంది గై హాజరు అయిన వారికీ షాకాజ్ నోటీసులు జరిచేయావల్సింది గా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర రావు, భూమి, కొలతలు శాఖ అధికారి కుసుమకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ , పాల్వంచ తాసిల్దార్ వివేక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యర్నం చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ఆరోగ్య మహిళా కార్యక్రమం

**-ఎంసిహెచ్ పిఓ డాక్టర్ చైతన్య**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య మహిళా కార్యక్రమం అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో నిర్వహిస్తున్నామని ఎంసిహెచ్ పిఓ డాక్టర్ చైతన్య తెలియజేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలో గల జానంపేట, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెకింగ్ లు, సాధారణ డెలివరీలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ క్లినికుల ద్వారా మహిళలకు బీపీ, షుగర్‌తోపాటు క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహిస్తారన్నారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, అక్కడే మందులు అందిస్తారని, 8 ప్యాకేజీల్లో 57 రకాల టెస్టులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రాథమిక టెస్టులతోపాటు పోషకాల లోపం, సంతానలేమి, మెనోపాజ్, ఎస్టీడీ, పీసీవోడీ, ఐవీ తదితర సమస్యలకు చికిత్సలు అందిస్తారని తెలిపారు. క్యాన్సర్ తదితర తీవ్ర సమస్యలు ఉంటే నిమ్స్, ఎంఎన్‌జే వంటి పెద్ద దవాఖానలకు రెఫర్ చేస్తారన్నారు. ఉమెన్ క్లినిక్‌లకు వచ్చే రోగుల వివరాలన్నీ ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తారని వీటిని రెఫర్ దవాఖానలకు లింక్ చేస్తారన్నారు. ఆయా దవాఖానల్లో రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శృతి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.ద

## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి

**- మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మహనీయుల మహోత్సవం భాగంగా ఈ నెల 2 నుండి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రాజ్యాంగా రక్షణ యాత్రను విజయవంతం చేయలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి, పేద,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ అంబేద్కర్ అనేక దేశాలు పర్యటించి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. మన దేశ సంరక్షణ కోసం ప్రతి క్షణం శ్రమించి వారి కుటుంబాన్ని కూడా లెక్కచేయకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలకులు పేద, బడుగు బలహీన వారికి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నష్టం చేయాలనే దృక్పథంతో రాజ్యంగంలోని మౌలిక సుత్రాల పునాదులు ద్వంసం చేయాలనీ చూస్తున్నరన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తాం అనే వరకు బరితెగించారని బీజేపీ కి ప్రభుత్వానికి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యంగ హక్కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు.రాష్ట్ర నలుములలనుండి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు విద్యార్థులు ,నిరుద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు అందరూ రాజకీయాలకతీతంగా మద్దతు తెలిపి రాజ్యాంగా రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన జియం



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - కోయగూడెం ఓసీలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేటంచిన వార్షిక బొగ్గ లక్ష్యం 30 లక్షల టన్నులకు గాను 30 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాదించినందుకు మంగళవారం ఏరియా జియం జాన్ ఆనంద్ కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన బొగ్గు లక్ష్యం అధిగమించడంలో కోయగూడెం ఉపరితల గని కీలక పాత్ర పోషించడం తో పాటు మిగిలిన అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా ప్రథమ స్థానంలో నిలిపిందన్నారు. అదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు , ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024-25 ఆర్థిక సంవత్సర లక్ష్యాన్ని సైతం అధిగమించాలని సూచించారు. అదేవిధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పై అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోయస్ ఓ టూ జియం మల్లయ్య, ఎ.జియం(ఐడి) గిరిధర్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి మోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి వి.శ్రీనివాస్, కాలరీ మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ రాజు, డి.వైపియం కృష్ణ , గుర్తింపు సంఘం నుండి యం.డి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున బి.నాగేశ్వరరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిప్పర్ టెండర్లను సాధారణంగా టెండర్‌గా పిలవాలి




టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - కోయగూడెం ఓసి నుండి ఇల్లందు సిఎస్‌పికి బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ల టెండర్లను సాధారణ టెండర్‌గా పిలవాలని ఐఎఫ్‌టియు నాయకులు మంగళవారం సింగరేణి అధికారులను డిమాండ్ చేసినట్లు తెలిపారు. గ్లోబల్ టెండర్ పద్ధతిని విరమించుకోవాలని కేఓసి లారీ యార్డులో టిప్పర్ డ్రైవర్ల సమావేశం జరిగిందన్నారు. మోటర్ వర్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న ఐఎఫ్టియు జిల్లా నాయకులు జర్పుల సుందర్‌లు మాట్లాడారు. ఇప్పటికే గ్లోబల్ టెండర్ ను శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ తీసుకున్నదని, దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని నిరుద్యోగ యువకులు టిప్పర్లను కొనుగోలు చేసుకుని, డ్రైవర్స్అండ్ ఓనర్స్‌గా కొనసాగుతున్న నిరుపేద టిప్పర్ ఓనర్స్‌పై ఈ టెండర్లు వారి జీవనోపాధిని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోబల్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సింగరేణి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని 2003 నుంచి ఈ ఓసిని నమ్ముకుని టిప్పర్లు తెచ్చుకున్న ఓనర్లను డ్రైవర్లను క్లీనర్ల కుటుంబాలను కాపాడాలని కోరారు.

## ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధమే

**-ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - ఎంతోమంది త్యాగధనుల పోరాటపరితంగా ఓటు హక్కు సాధించామని ఓటు హక్కు ద్వారా ప్రజలే పాలకులవుతారని పినపాక ఎంపీడీవో రామకృష్ణ తెలియజేశారు. మంగళవారం పినపాక మండల కేంద్రంలో ఓటు వినియోగం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో జ్యోతి హాజరై శ్రీ శక్తి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రం నుండి ఈ బయ్యారం క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు వజ్రాయుధం అంటూ ఓటును అమ్ముకోవద్దంటూ స్థానికులు నినాదాలు చేశారు. ఓటుకు ఉన్న విలువను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు మీ భవిష్యత్తు అంటూ ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ .బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, ఏపీఓ వీరభద్ర స్వామి, ఐకెపి వివోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తా

**-పదేళ్ళలో తిరోగమించిన నియోజకవర్గాన్ని అభివృద్ధివైపు నడిపిద్దాం.**
**-గ్రామాలకు కనీస వసతులు కల్పించలేని దుస్థిని ఆదిగమిద్దాం.**
**-చట్టసభలో ప్రజాగొంతుక వినిపించే ఏకైక గొంతుక సీపీఐ**
**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.**



పాల్వంచరూరల్,సూర్య (మేజర్ న్యూస్) - ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి పని చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సారేకళ్ళు, కారగట్టు, కోడిపుంజులవాగు, పూసలతండా, పుల్లయ్యగూడెం, పునుగుల, దేవిజాతండా, నాగారం కాలనీ, వీరు నాయక్ తండ, బిక్కు తండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత పదేళ్ళలో అభివృద్ధి కొంటుపడిందని ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధివైపు నడిపిద్దామన్నారు. గ్రామాలకు కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాల్వంచ మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రచించి ఉన్నామని, త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు. నియోజవర్గం అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, సిపిఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమలి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, జకరయ్య, ఎస్ కే పాషా, సురేష్, నాగేశ్వరరావు, భూక్యా విజయ్, వేములపల్లి రాజశేఖర్, సత్యనారయణ, కాంగ్రెస్ నాయకులు కొండా వెంకన్న, బీవీ రావు, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం లేఖ ఇవ్వడంలో జాప్యమేల

**- కేంద్ర కార్మికశాఖ సింగరేణిల మధ్య తర్జన భర్జనలు**
**- రెండేళ్ళకా.... నాలుగేళ్ళకా.... ఏదో తేల్చండి**
**- రెండేళ్ళకే గుర్తింపు ఇవ్వాలంటున్న బిఎంఎస్**
**- ఎన్నికలు అయ్యాయి కానీ, ఏ సంఘంకు గుర్తింపు వచ్చిందో....**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను సాధారణ ఎన్నికల కంటే అత్యంత ప్రతిష్టాత్మకంగా యాజమాన్యం గత ఏడాది డిసెంబర్-27న ఎన్నికలు నిర్వహించింది. అదేసమయంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు కూడా జరిగాయి. దాని కారణంగా సాధారణ ఎన్నికలు పూర్తి కాగానే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 6వ దఫా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కూడా గెలిచిన కార్మిక సంఘానికి గెలిచినట్లుగా సర్టిఫికెట్ ఇవ్వడంలో 4 నెలలు గడువు పట్టింది. గత కొన్నేళ్ళుగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు రెండేళ్ళ కాలపరిమితి ఉండాలంటూ కేంద్ర కార్మికశాఖ నిర్ధేశిస్తుంది. దీనిపై 6వ దఫా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన టిబిజికెఎస్ నాలుగేళ్ళు ఉండాలంటూ యాజమాన్యంపై వత్తిడి చేయడమే కాకుండా హైకోర్టులో పిటిషన్స్ కూడా దాఖలు చేయడం జరిగింది. దీనిపై చర్చలు జరుగుతుండగానే నాలుగేళ్ళు పోయి ఆరేళ్ళ గడువు ముగిసింది. అలాగే సింగరేణిలో 7వ దఫా జరిగిన ఎన్నికల సమయంలో కూడా రెండేళ్ళు కాలపరిమితి ఉండాలంటూ కేంద్ర కార్మికశాఖ నిర్ధేశిస్తుండగా ఆనాడు నోరు మెదపని కార్మికసంఘాల నాయకులు ఎన్నికలు జరిపితే చాలురా... బాబు అనుకొని గమ్మునా... ఎన్నికల బరిలో దిగారు. ఎట్టకేలకు గత ఏడాది డిసెంబర్-27న ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో గుర్తింపు సంఘాల కార్మిక సంఘాలతో పాటు విప్లవ కార్మిక సంఘాలు కూడా బరిలో నిలిచాయి. హెూరాహురీగా జరిగిన ఎన్నికల్లో 39వేల మంది కార్మికులు, ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 37455 మంది వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. సింగరేణిలోని 11 ఏరియాల్లో జరిగిన ఎన్నికల్లో ఎఐటియుసి 5 ఏరియాల్లో గుర్తింపు సంఘంగా గెలుపొందగా ఐఎన్‌టియుసి 6 ఏరియాల్లో విజయం సాధించింది. ఐఎన్‌టియుసి 6 ఏరియాల్లో గెలిచినప్పటికి ఓట్లను బట్టి ప్రధానగుర్తింపు సంఘంగా ఎఐటియుసిని ప్రకటించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికి గుర్తింపు సంఘానికి లేఖ ఇవ్వడంలో సింగరేణి యాజమాన్యం డోలాయామానంలో పడింది. కేంద్ర కార్మికశాఖ మాత్రం రెండేళ్ళ కాలపరిమితికి మాత్రమే నిర్ధేశించాలంటూ యాజమాన్యానికి లేఖలు పంపుతుంది. అయితే సింగరేణి యాజమాన్యం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు నడుచుకోవాలని చూస్తున్న క్రమంలో ఏం చేయాలో అర్ధం కాక యాజమాన్యం తలలు పట్టుకుంటుంది. ఎఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు మాత్రం కూడాగలుపుకొని గుర్తింపు సంఘం కాలపరిమితిని నాలుగేళ్ళుగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగేళ్ళ కాలపరిమితినే నిర్ధేశించి లేఖ విడుదల చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఎఐటియుసికి రామగుండం-1, 2, మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాల్లో విజయం సాధించగా ఐఎన్‌టియుసి కొత్తగూడెం రీజియన్‌లోని కార్పోరేట్, కొత్తగూడెం ఏరియా, ఇల్లందు, మణుగూరు, భూపాల్‌పల్లి, రామగుండం-3 ఏరియాల్లో విజయం సాధించింది. ఇదిలా ఉండగా ఎఐటియుసికి 16177 ఓట్లు రాగా, ఐఎన్‌టియుసికి 14178 ఓట్లు రావడం జరిగింది. వచ్చిన ఓట్లను ఆధారం చేసుకొని ఎఐటియుసి ప్రధాన గుర్తింపు సంఘంగా గెలిచినట్లు యాజమాన్యం ప్రకటించింది.

**- రెండేళ్ళే నిర్ధేశించాలి - బిఎంఎస్**

ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలకు రెండేళ్ళు మాత్రమే కాలపరిమితిని ఉంచాలంటూ బిఎంఎస్ అనుబంధ ఎఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవనాయక్ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మికశాఖ నిర్ధేశించిన విధంగానే సింగరేణి సంస్థలో రెండేళ్ళు మాత్రమే కాలపరిమితి కొనసాగించడం వలన సంస్థ పురోభివృద్ధికి కార్మికవర్గం శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాలుగేళ్ళ కాలపరిమితి వలన గుర్తింపు, ప్రాంతీయ గుర్తింపు సంఘాలు యాజమాన్యంపై వత్తిడి చేసి తమ అనుకున్న లక్ష్యాలను సాదించుకోవడంతో తమ సంఘాల బలోపేతానికి మాత్రమే ఉపయోగించుకుంటాయని వ్యాఖ్యనించారు. అలా కాకుండా కార్మికవర్గం సంక్షేమానికి అవసరమైన పథకాలను అమలు చేయడంలో జాప్యం జరిగే ప్రమాదముందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# సమస్యలను పరిష్కరించండి

**- మంత్రి తుమ్మలను కోరిన మహమ్మద్ అతహర్.**



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలం ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు కు ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్ వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఇల్లందు పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల విచ్చేసిన సందర్భంగా ఆయనను కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్ అతహర్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రధాన సమస్యలు అయినటువంటి కొత్తగూడెం జిల్లా కేంద్రం నుండి ఆళ్లపల్లికి డబల్ రోడ్ అలాగే మర్కోడు నుండి కరకగూడెం రోడ్డు అలాగే ఆళ్లపల్లి మామ కన్ను మధ్యలో గల కిన్నెరసాని నదిపై వంతెన నిర్మాణాలు ఆటవిశాఖ అనుమతులు లేక నిలిచిపోయాయని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పిస్తే కొత్తగూడెం నుండి ఆళ్ల పెల్లి మీదుగా ములుగు వరంగల్ జిల్లాలకు ఆళ్లపల్లి నుండి పినపాక నియోజకవర్గం మీదుగా ఏటూర్ నాగారం మేడారం వెళ్ళుటకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తద్వారా రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని తెలియజేయడం జరిగింది. అలాగే మండల పరిధిలోని అనంతొగు వద్ద ఎన్నో కోట్లతో వంతెన నిర్మాణం మీ హయాంలో అయినప్పటికీ రోడ్లు బాగున్నప్పటికీ ఇల్లందు డిపో నుండి ఆళ్లపల్లికి బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ విముకథ చూపుతోందని ఇల్లందు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆళ్లపల్లికి రోజు రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమ ప్రభాకర్ మహమ్మద్ ఫయాం, శ్రావణ్ శేఖర్, సదానంద చారి, మూతిర్, టి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ పారిశుద్ధ్యానికి నడుంబిగించిన పగడాల రాంబాబు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-గ్రామపంచాయతీ పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మండల కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు గ్రామపంచాయతీ అధికారులతో చర్చించి గ్రామపంచాయతీ పారిశుద్ధ్యానికి మంగళవారం నడుం బిగించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బంజారా కాలనీ పరిసర ప్రాంతాలలో, షాది ఖానా ప్రాంతంలో డ్రైనేజీలను శుభ్రం చేయించారు గత కొంతకాలంగా దమ్మపేట పట్టణ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పంచాయతీ అధికారులు ప్రజల చేత పలు ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అపరిశుభ్రంగా ఉండటంతో పట్టణ కాంగ్రెస్ నాయకుడు పగడాల రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ అధికారులతో చర్చించి జెసిబి తో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. అంతేకాకుండా ప్రధాన రహదారులు ఇరువైపులా ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.



# వైటిసి నాప్కిన్ కేంద్రాన్ని సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- నిరుద్యోగులైన గిరిజన యువతి ,యువకులకు ,గ్రూప్ మహిళలకు చేయూత అందించడం, గిరిజన సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు సంబంధించిన పాతకాలపు పరికరాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణ తమకు ఆనందం కలిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు మాయాంక్ సింగ్, యువరాజ్ మర్మట్ లు అన్నారు.మంగళవారం భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న వై టి సి, న్యాప్కిన్ తయారీ కేంద్రం గిరిజన మ్యూజియం, జిసిసి లోని సబ్బులు, షాంపూలు,తయారీ కేంద్రం గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం, వారు మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు వైటిసి ద్వారా వివిధ రకాల శిక్షణలు ఇచ్చి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవనోపాధికి కృషి చేయడం చాలా సంతోషమని, అలాగే 60 శాతం సబ్సిడీ 30% బ్యాంకు లోను 10 శాతం మహిళల కంట్రిబ్యూషన్తో న్యాపీకిన్ తయారు , జిసిసి ద్వారా సబ్బులు షాంపూలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తయారుచేసి, గిరిజన సంక్షేమ శాఖ గిరిజన మ్యూజియంలో పాతతరం వస్తువుల సేకరణ ప్రదర్శన చాలా బాగుగా ఉందని అన్నారు. అనంతరం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను సందర్శించి గిరిజన విద్యార్థినిలతో పాఠశాల ద్వారా అందుతున్న విద్యా , వసతి సౌకర్యాల గురించి వివరాలుఅడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి వృద్ధిలోకి రావాలని సూచించారు. ఐటిడి ద్వారా చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు పాఠశాల విద్య, నిరుద్యోగ యువతీ యువకులకు కల్పిస్తున్న శిక్షణలు, మహిళలకు అందిస్తున్న ఆర్థిక చేకూర్పు గిరిజన రైతులకు



పాఠశాలలకు సరఫరా చేసి ఆర్థిక అభివృద్ధి పొందడం ద్వారా వారు జీవించడానికి మంచి వెసులుబాటు కల్పించడం జరిగిందనితెలిపారు. మహిళలు ఖాళీగా ఉండకుండా వారి సంపాదనను వారే సంపాదించుకొని ముందడుగు వేయడానికి వీలు కలుగుతుందని అన్నారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, కనుమరుగు అయిపోకుండా నేటి తరానికి తెలియజేయడానికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి తెలుసుకోవడం ఆనందం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంజిసిసి విజయ్ కుమార్, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గిరిజన రైతులకు వ్యవసాయమే లక్ష్యం

**– ఐటిడిఏ ద్వారా బోర్ వెల్స్ ఏర్పాటు**

**–ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్**

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)-ఏజెన్సీ గిరిజన రైతులకు ఐటిడిఏ ద్వారా బోర్ వెల్స్ ,నీటి కుంటలు ఏర్పాటు చేసి పంటలు పండించుకోవడానికి సంవత్సరం కాలం పాటు నీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు యువరాజ్, మరమ్మట్ మయాంక్ సింగ్, యూనిట్ ఆఫీసర్లతో కలిసి భారత రూరల్ లెవెల్ వుడ్స్ ఫౌండేషన్ ఢిల్లీ వారు గిరిజన రైతుల ను వ్యవసాయంలో అభివృద్ధి చేయడానికి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లు వారు తిలకించారు. అనంతరం, భారత రూరల్ లెవెల్ వుడ్స్ ఫౌండేషన్ సీఈవో మాట్లాడుతూ, ఏజెన్సీ గిరిజన రైతులు వ్యవసాయంలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రత్యేక ప్రణాళిక తయారుచేసి గిరిజన గ్రామాలలో పర్యటించి గిరిజన రైతుల యొక్క జీవనాధారం ఎలా ఉన్నది. తెలుసుకొని వారు పండించే పంటలకు నీటి సమస్య లేకుండా చూడడానికి ప్రత్యేకంగా ఒక ఐదు గ్రామపంచాయతీలను సర్వే చేసి నీటి కుంటలు, అవసరమైన చోట బోర్వెల్స్ నిర్మాణం చేపట్టి గిరిజన రైతులకు



భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా చేయడానికి కృషి చేస్తామని అందుకు తప్పనిసరిగా ఐటిడిఏ అధికారుల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు.ప్రస్తుతం గిరిజన రైతులు పంటలు పండించుకోవడానికి గిరి వికాసం ద్వారా గిరిజన గ్రామాలలో 750 బోర్లు సబ్సిడీతో ఏర్పాటు చేయడం జరిగిందని , గిరిజన రైతులకు సంవత్సరం పాటు నీరు నిలువ ఉంచుకోవడానికి నీటి కుంటలు ఏర్పాటు కొరకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని,వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, వ్యవసాయ అధికారి భాస్కరన్ వివిధ శాఖల యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి

**– మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ**



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మహనీయుల మహోత్సవం భాగంగా ఈ నెల 2 నుండి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రాజ్యాంగా రక్షణ యాత్రను విజయవంతం చేయలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి, పేద,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ అంబేద్కర్ అనేక దేశాలు పర్యటించి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు. మన దేశ సంరక్షణ కోసం ప్రతి క్షణం శ్రమించి వారి కుటుంబాన్ని కూడా లెక్కచేయకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలకులు పేద, బడుగు బలహీన వారికి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నష్టం చేయాలనే దృక్పథంతో రాజ్యంగంలోని మౌలిక సుత్రాల పునాదులు ద్వంసం చేయాలనీ చూస్తున్నరన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తాం అనే వరకు బరితెగించారని బీజేపీ కి ప్రభుత్వానికి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యంగ హక్కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు.రాష్ట్ర నలుములలనుండి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు విద్యార్థులు ,నిరుద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు అందరూ రాజకీయాలకతీతంగా మద్దతు తెలిపి రాజ్యాంగా రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో రైతునేస్తం నిర్వహణ





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీసీ ద్వారా సమగ్ర ఎరువులయా జమాన్యం పై ప్రధాన శాస్త్ర వేత్త మాధవి వివరించారు. నేలలో రసాయన ఎరువులయా ఎరువుల వాడకం పెరగడం, సేంద్రీయ ఎరువుల వాడకం సేంద్రియ కర్బనం తగ్గడం వలన సేంద్రీయ కర్బనం తగ్గుతూ వచ్చిందని తెలిపారు. ఈ సేంద్రీయ కర్షనం లేకపోతే మొక్క మనుగడ లేదు. కాలబట్టి రసాయన ఎరువులు తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు, వర్మి కంపోస్ట్, పశువుల పేడ ద్వారా ఎరువులు అందించాలని రైతులకు తెలియజేశారు. జనుము, గ్లైరీ సేదియా రొట్టలో 100 కె జి ల యూరియా, 12 కె జి ల భాస్వరం కొంత పొటాషియం ఉంటుందని, భాస్వరాన్ని దుక్కిలో మాత్రమే వేయాలన్నారు. మొక్క వెరు పెరిగే వరకే భాస్వరం అవసరం కాబట్టి పైపాటుగా డి.ఏ.పిని వేయవచ్చునని, వివిధ పంటల అవశేషాలను కాల్పి వేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి మనిషి ఆరోగ్యం (ఊపిరితిత్తువ పై ప్రభావం ఉంటుంది కావున పంటల అవశేషాలను భూమిలో కలియ దున్నాలన్నారు. కరీంనగర్ జిల్లా, గంగాధర మండల రైతు స్వీట్ దోసకాయ 3 ఎకరాలో పండించి, రూ 57 లక్షల ఆదాయాన్ని పొందినట్టు, మార్కెటింగ్ ఢిల్లీలో చేసే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పి.వాసవి రాణి, ఏవో ఎన్. అన్నపూర్ణ, ఏ. ఈఓలు శ్రావణి, రమేష్, రెహన, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# గంజాయి, మద్యం అమ్మకాలపై పోలీస్ శాఖ నిఘా పెంచాలి

**-మద్యం బెల్టు షాపులను వెంటనే మూసేయాలి..**

**-యువత సన్మార్గంలో నడిచే విధంగా కౌన్సిలింగ్ చేయాలి.**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్.**

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణంలో ఇటీవల కాలంలో గంజాయి, మద్యం అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయని, వాటిపై పోలీసు శాఖ నిఘా పెంచాలని, విచ్చలవిడిగా పెరిగిపోయిన మద్యం బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని, యువతను సన్మార్గంలో నడిచే విధంగా కౌన్సిలింగ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పట్టణ స్టడీ సర్కిల్ ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీలలోని యువకులు గంజాయికి, మద్యం కు బానిసలై అనేక నేరాలకు పాల్పడుతున్నారని, అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. తక్షణమే దీనిని నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, పోలీసు శాఖ నిఘా



పెంచి గంజాయి, మద్యం అమ్మకం దారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలలోని యువత సన్మార్గంలో నడిచే విధంగా అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు, బి.బి.జి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ నాగరాజు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, నాయకులు బి.జె.ఎల్ పి దాసు, అజయ్ కుమార్ రాయల రాములు ఎర్రంశెట్టి పూర్ణ దేవి ,జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆకుల సతీష్ మృతి

**- సంతాపం తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆకుల సతీష్ కుమార్ అనారోగ్యంతో మరణించారు. మంగళవారం వెంగళరావు కాలనీలోని స్వగృహంలో వుంచిన ఆయన భౌతికకాయానికి డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సతీష్ మరణం పట్ల తీవ్ర సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబసభ్యులను కొత్వాల ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిపిఓ తంబళ్ళ శ్రీను,సందు ప్రభాకర్, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను గెలిపించి తీరుతాం - మహిళా నాయకురాళ్లు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - మాజీ కేంద్రమంత్రి మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించి తీరుతామని అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూర్య, ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, జిల్లా మహిళా సంఘ నాయకురాలు కటకం వరలక్ష్మి,మడుగు వెంకటలక్ష్మి,మేదరి నిర్మల, సిహెచ్ పద్మ, బత్తుల చెంచమ్మ, అన్నారు. కోరం కనకయ్య క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మహిళా మండలి సమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్రం లభించి 77సంవత్సరాలు అయినప్పటికీ మహిళల గురించి ఆలోచించే ప్రభుత్వం ఏదైనా ఉన్నది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మామూలు విషయం కాదన్నారు. అంతేకాకుండా పేద ప్రజలకు ఆరోగ్య రీత్యా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం పొందడం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాని ఇవ్వడమే నని అన్నారు. అదేవిధంగా గ్యాస్, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, రైతుబంధు, రైతు బీమా లక్షల రూపాయలను పెంచి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అమలు పరచడం అంటే సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు. ప్రజలకు వెంటనే చేరే లబ్ధి ఏదైనా ఉన్నది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలేనని అన్నారు. పేద ప్రజలను కలవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో ఉండడం పేద ప్రజల అదృష్టమన్నారు. నియంతృత్వం, దొరల అహంకారం, తమ కష్టాలను చెప్పుకునేందుకు ప్రగతి భవన్ ను వస్తే రోజులు నెలలు గడిచిన ముఖ్యమంత్రి మంత్రులు దర్శనం కాదన్నారు. పేద ప్రజలు మీటింగ్లకు కావాలి కానీ అవసరం వస్తే ఆదుకునే వారు టిఆర్ఎస్ ప్రభుత్వం కాదన్నారు. అందుకే పేద ప్రజలు సరైన సమయంలో సరైన రీతిగా స్పందించి బుద్ధి చెప్పారని తెలిపారు. ఏది ఏమైనా రాష్ట్రంలోని17 పార్లమెంటరీ స్థానాలలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిహెచ్ పద్మ, షహదా, సిహెచ్ కృష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు

**- మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మంచినీటి సమస్య ఎద్దడి రాకుండా ఉండాలని పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఇల్లందు పట్టణ ప్రజలకు నీటి సమస్య రాకుండా ఉండేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సూచనలతో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని బోర్లన్నీ మున్సిపల్ సిబ్బందితో రిపేరు చేపడుతున్నట్టు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు తెలిపారు. పట్టణంలో మొత్తం 79 బోర్లు ఉండగా అందులో 44 రన్నింగ్ లో ఉన్నాయని, 35 రిపేర్ లో ఉండగా నేటి వరకు 16 బోర్లు రిపేరు చేయబడ్డాయని తెలిపారు. వారం రోజుల్లో మిగతా బోర్లు కూడా రిపేరు చేస్తారని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులకు ఎక్కడ ఏ లీకేజీ జరిగిన వెంటనే రిపేరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ నవీన్ కుమార్, ఫిట్టర్ ఫయాజ్ బాబా, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాయుడు చెన్నారావు ప్రథమ వర్ధంతి

**-నివాళులర్పించిన టిడిపి అధ్యక్షుడు ఎండి వలీ పాషా..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు, దివంగత నేత నాయుడు చెన్నారావు నాయుడు చెన్నారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం చెన్నారావు నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా చెన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం



పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తి నాయుడు చెన్నారవు అని అన్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయుడు చెన్నారావు జీవనం సాగించారని తెలిపారు. చెన్నారావు లేని లోటు పార్టీకి పేరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం,హమాలీ సంఘం నాయకుడు భోగి సత్యం, బంధం శ్రీనివాసరావు, నాయుడు సుబ్బారావు, నాయుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి




- ఏఐటియూసి.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ వంగ వెంకట్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నెల 27 వ తేదీన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్, సింగరేణి ఆసుపత్రులలో చికిత్స పొందుతూ అత్యవసర సేవలకై హయ్యర్ సెంటర్లకు పంపడానికి అద్దె అంబులెన్స్‌లను ఉపయోగించుకోవచ్చని అందుకుగాను సిపిఆర్‌యంయస్ మెడికల్ కార్డ్ నుండి అంబులెన్స్ ఛార్జీలు రికవరీ చేయబడతాయని సర్క్యులర్ జరి చేయడం దారుణమన్నారు. సింగరేణిలో ఉత్పత్తి కోసం శ్రమించి బొక్కలన్నీ అర్గొట్టుకొని, వివిధ రకాల రోగాలకు గురై చివరిదశలో ఆసుపత్రి పాలై, కనీసం ఉన్నత శ్రేణి వైద్యం కోసం వెళ్ళడానికి ఉచిత అంబులెన్స్ ఇవ్వలేని స్తితిలో ఉందా ఈ కంపెనీ, ఇదేనా సర్వీస్ చేసిన కార్మికులకు ఇచ్చే బహుమతి అని ప్రశ్నించారు. ఈ సర్క్యులర్‌ను రద్దు చేసి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకుండా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా లోకల్‌గా ఇంటి నుండి సింగరేణి ఆసుపత్రులకు ఉచితంగానే తీసుకువెళ్లాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జి.వీరాస్వామి, మోటపలకుల రమేష్, కే.రాములు, మంతంగి లింగయ్య, లక్ష్మినారాయణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఓ.ఏ, అధ్యక్షుడిగా కిష్టారం ఓసి మైన్ పిఓ నరసింహరావు



- ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సి.ఎం.ఓ.ఏ, అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన కిస్టారం ఓపెన్ కాస్ట్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ సూచన మేరకు ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ, ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ఐఎన్టియుసి కార్యకర్తలు పి.ఓను పట్టు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటి నుండి సీనియర్ నాయకులు చెన్నకేశవ, బ్రాంచ్ సెక్రటరీ బట్టి విక్రమార్క, జేవియర్ ఫిట్ సెక్రటరీ రామారావు కిస్తారం మైన్ నుండి కిష్టారం మైన్ ఐఎన్టియుసి సలహాదారు అశ్వక్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రామ్ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కాప హేమంత్, యాకూబ్, వల్లంగి మనోహర్, ఎం రాజశేఖర్, మేకల రమేష్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు ఫిత్ర దానము రూ.100 చేయాలి



- నయీమ్ ఖురేషి.

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఓల్డ్ డిపో మస్జీద్. మస్జీద్ ఏ బైతుల్లాహ్ కొత్తగూడెం ఆదక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ మస్జీద్ ఏ బైతుల్లాహ్ కమిటీ గత సంవంత్సరం లాగానే ఈ సంవంత్సరం కూడ సద్క ఏ ఫీటర్ రూ.100 నిశ్చయించటం జరిగిందని వివరించీయ్యారు. ఫిత్ర అనగా ప్రతి ముస్లిమ్, ఆడ, మగ, చిన్న, పెద్ద, రంజాన్ మసంలో చెల్లించాలి లేద ఈద్ ఉల్ ఫితర్ అనగా పండుగ నమాజ్‌కు రెండు లేద ఒక రోజు ముందు అందరు నిరుపేద ముస్లింలకు ఇవ్వాలని కోరారు. మరి చిన్న పిల్లయితే కుటుంబంలో ని పెద్ద చెల్లించాలని ఈ ఒక్క ఫిత్ర ధనం రూ.100 అంటే 2.5 కిలో గోదిమలు, కజ్జురమ్, భార్లెయ్ లేద బియ్యం విలువ కలిగి సమానముగా ఉంటుందని ఫిత్ర చెల్లించడం అనేది ప్రపంచవ్యతముగా ఉన్న ముస్లింలందరికి సార్వత్రిక బాధ్యత. కావున స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ సోదరులు జాకాత్‌తో పాటు ఫిత్ర తప్పక రంజాన్ ఈద్ పండు నమాజ్‌కు వెళ్లే ముందు చెల్లించాలని నయీమ్ ఖురేషి కోరియారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులు అన్వార్‌సబ్రీ. జాఫర్ కురేషి, ఆఫ్సర్, ఫరీద్, రంజాన్ ఖాన్నా, మొహమ్మద్ ఆఫ్జాల్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణం సందర్భంగా బైక్ ర్యాలీ



- ఈ నెల 4వ తేదీణ వైభవంగా స్వామివారి కళ్యాణం

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణపరిధిలోని శ్రీనివాసకాలనీలో గల శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) ఈ నెల 03వ తేది నుండి 06వ తేది వరకు జరుగు వార్షిక కళ్యాణంలో భాగంగా మంగళవారం భక్త సమాజ మండలి ఆధ్వర్యంలో "బైక్ ర్యాలీ" కార్యక్రమాన్ని భక్త సమాజ మండలి సలహా మండల సభ్యులు కతాల వెంకటేశ్వరావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ విశేషాన్ని భక్తులకు తెలిపే విధముగా ఈ "బైక్ ర్యాలీ"ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్త సమాజ మండలి అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి ధర్మపురి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, సలహా మండలి సభ్యులు మేదరమొట్ల శ్రీనివాసరావు, సువ్వారపు వెంకటేశ్వరరావు, వేమూరి వేంకటేశ్వరరావు, రాజా సురేంద్రచారి,పట్టణ ప్రముఖులు, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, సేవాదళ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న శ్రీరామనవమిని వైభవంగా నిర్వహించాలి

- ఉత్సవ ఏర్పాట్ల సమావేశంలో ఈఓ సుదర్శన్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 17న శ్రీరామనవమి సందర్భంగా పాల్వంచలోని దశావతారములు గల శ్రీరామాలయ భజనమందిరంలో శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై కొత్తగా ఇన్చార్జి తీసుకున్న ఈవో సుదర్శన్, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, వర్తక సంఘం, భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల స్వామి వారికి కళ్యాణం మహోత్సవానికి సుమారుగా 20వేల మంది వరకు వచ్చే భక్తులకు మంచినీళ్లు ప్రసాదం పంపిణీ, దర్శనంకి ఏర్పాట్లు, కళ్యాణం తిలకించడానికి ఏర్పాట్లు భక్తులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో బచ్చు శ్రీనివాస్, దోమల కిషోర్, ఆలయ వేదపండితులు గోపాలచార్యులు, లక్ష్మీపతి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, అపోలో మెడికల్ ప్రకాష్, గర్రె శివ, కంటాల వెంకన్న, ఉప్పు శెట్టి రాకేష్, గడ్డం గురవయ్య, వనిత వాసవిక్లబ్ ప్రెసిడెంట్ గుబ్బ దుర్గా, ఆలయ సిబ్బంది కాశీ, శివ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పాఠశాలల ప్యానెల్ ఇన్స్పెక్షన్స్ రద్దు చేయాలి

- పిఆర్‌టియు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – పార్లమెంట్ ఎన్నికల విధుల ట్రైనింగ్, ఎస్–ఎస్‌సి మూల్యాంకన డ్యూటీ ఈ నెల 8నుండి జరగబోవు ఎస్‌ఎ–2 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయుట తదితర కారణాల రీత్యా టిడబ్ల్యూ పాఠశాలల ప్యానెల్ ఇన్స్పెక్షన్స్‌ను రద్దుపరచాలని పిఆర్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రవిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్ కాలనీలో గల పిఆర్‌టియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ 2023–24విద్యా సంవత్సరం ముగింపుకు కేవలం 13 పని దినాలు వుందని, అందులో 8 పని దినాలలో ఎస్‌ఎ–2 పరీక్షలు కలవు తదుపరి మార్కుల జాబితా తయారీ ఫైనల్ రిజల్ట్, ఇది కాక పార్లమెంట్ ఎన్నికల విధుల ట్రైనింగ్, ఎస్‌ఎస్‌సి స్పాట్ డ్యూటీ ఇంతటి క్లిష్ట సమయంలో ప్యానెల్ ఇన్స్పెక్షన్స్ అనేది మొక్కుబడి కార్యక్రమంలానే ఉంటుందని, దీనివలన లక్ష్యం నెరవేరబడదని కాన వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.....

## -డాక్టర్ అల్తాఫ్.



చింతకాని సూర్య

మేజర్ న్యూస్: ప్రతినెల నిర్వహించే ఆశా డే సందర్భంగా చింతకాని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బ లక్షణాలు చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ నెలవారిగా గర్భిణీ బాలింతల రికార్డు నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వారి పనులు నిమిత్తం బయటకు వెళ్లవలసి వచ్చినచో తప్పనిసరిగా ఎండ తీవ్రతనుండి కాపాడుకొనుటకు వస్త్రాలు ధరించాలని టోపీ, గొడుగు లాంటివి వినియోగించాలని, ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చూసుకోవాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వడదెబ్బ లక్ష్మణాలు కళ్ళు తిరగడం, వాంతులు, విరేచనాలు, తలనొప్పి, తీవ్రమైన జ్వరం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకోవాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆరోగ్య ఉప కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కృష్ణారావు, ఫండరిబాయి,వీరేందర్ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట

## - సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 314వ వర్ధంతి వేడుకలు





ఖమ్మం జిల్లా: -సూర్య (మేజర్ న్యూస్)

ఖమ్మం : సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా లకారం ట్యాంక్ బండపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ బండి నాగేశ్వరావు గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , గౌరవ అధ్యక్షులు మంద మోహన్ రావు గౌడ్ మరికంట వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ, వడ్డెబోయిన నరసింహారావు గౌడ్, అమర గాని వెంకన్న పోలీస్ గౌడ్ గడ్డ%శీ% శ్రీనివాస్ గౌడ్ బచ్చల తిరుమలరావు గౌడ్, జలగం వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా డీసీసీబీ బ్యాంకు మాజీ చైర్మన్ నాగభూషణం పగడాల నాగరాజు,ఖమ్మం జిల్లా బీజేపీ ఎంపీ పార్టీ పోటీ చేస్తున్న వినోద్ రావు ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ వినోద్ రావు నిఖిల్ అశోక్ గౌడ్, ఇంద్రసేన గౌడ్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో కమిటీ జిల్లా కమిటీ గ్రామ స్థాయి నుంచి వివిధ మండల%శీ% గౌడ్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ

## -వీటితో వడ దెబ్బ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోండి!



మధిర :సూర్య (మేజర్ న్యూస్)

వేసవి మొదలైపోయింది. భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూ ు స్తున్నాడు. ఉదయం 10 గంటలు దాటిందంటే చాలు.. ఎండ దుమ్ము లేపుతుంది. కొన్ని కొన్ని ప్రాంతాల్లో అయితే ఏకంగా 41 డిగ్రీలకు చేరుకుంటుంది. వచ్చే రెండు నెలల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా పెరగనుంది. వడగాల్పుల ముప్పు ఎక్కువగా ఉండనుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వడ దెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బ తగలకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ పానీయాలతో మీ ఆరోగ్యాన్ని చాలా వరకూ కాపాడుకోవచ్చు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొబ్బరి నీళ్లు:** వేసవి వచ్చిందంటే.. నీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో కొబ్బరి నీళ్లు చాలా చక్కగా పని చేస్తాయి. వీటి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇవి తాగితే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. అంతే కాకుండా బాడీ ఎనర్జిటిక్‌గా మారుతుంది. వేసవి వడగాల్పుల్ని ఎదుర్కొనేందుకు ఇవి అద్భుతంగా పని చేస్తాయి. ఇందులో విటమిన్స్, మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నీరసం, బలహీనత వంటివి దరి చేరకుండా ఉంటాయి.

**మజ్జిగ:** వేసవిలో మరో బెస్ట్ డ్రింక్ ఏది అంటే మజ్జిగ అని చెప్పొచ్చు. సమ్మర్‌లో బాడీ చాలా హీట్ అవుతుంది. ఈ హీట్‌ని తగ్గించాలంటే.. శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. అంతేకాకుండా బాడీలో మెటబోలిజం కూడా వేగవంతమౌతుంది. గట్‌కు సంబంధించిన సమస్యలన్నీ తొలగిపోతాయి. మజ్జిగలో విటమిన్లు, మినరల్స్, ప్రోబయోటిక్స్ ఉంటాయి.

**సిట్రస్ ఫ్రూట్స్:** వేసవి తాపం నుంచి తక్షణమే ఉపశమనం ఇచ్చే వాటిల్లో సిట్రస్ ఫ్రూట్స్ ఉంటాయి. అందుకే సమ్మర్‌లో ఆరెంజ్, లెమన్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను తీసుకుంటే రోగ నిరోధక శక్తి లభించడంతో పాటు.. ఎనర్జీ లెవల్స్ కూడా పెరుగుతాయి. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి కాబట్టి.. చర్మ సమస్యలు కూడా పెద్దగా తలెత్తవు.

**పుచ్చకాయ:** వేసవిలో ఎక్కువగా లభించే వాటిల్లో పుచ్చకాయ కూడా ఒకటి. పుచ్చ కాయలో నీటి శాతంతో పాటు విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరాన్ని చల్ల బరచడంతో పాటు.. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

# ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదు : ఎంపీ నామ

## -పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

## -ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలి

## - రైతు సమస్యలపై నామ నేతృత్వంలో కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందజేసిన బీఆర్ ఎస్ ప్రతినిధి బృందం





ఖమ్మం, ఏప్రిల్ 02 :సూర్య (మేజర్ న్యూస్)

ప్రజలు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన రైతులకు సత్వరమే ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని , ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అదనంగా ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ ను తక్షణమే ఇవ్వాలని, మంచినీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ గౌతమ్ ను కలిసి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాగు , సాగునీటి ఎద్దడితో ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని గతంలో ఎన్నడూ లేని దుస్థితి నేడు దాపురించిందని అన్నారు .సమస్యను పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, ఎంతటి పోరాటానికి అయినా సిద్ధమని నామ స్పష్టం చేశారు సాగునీరందక చేతికి వచ్చిన పంట ఎండిపోయిందని, వరి , మొక్కజొన్నకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని , ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రతి ఎకరాకు రూ.25 000 చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు .బీఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటించి వరి, మొక్కజొన్న తదితర పంటలు బాగా నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సత్వరమే రైతులకు పరిహారం చెల్లించే విషయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు ఈ సందర్భంగా నామ వెల్లడించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , పార్టీ జిల్లా అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , పార్టీ నాయకులు కొండబాల కోటేశ్వరావు , మదన్ లాల్, బెల్లం వేణు ,బాణాల వెంకటేశ్వరరావు, చింతకాని మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి వెంకట రామారావు, జడ్పిటిసి తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెనరమేష్ , రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రత్నాకర్ ,సర్పంచుల సంఘం నుంచి అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు , మండల నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం రూరల్ మండల కన్వీనర్‌గా కుంచవు శ్రీను నియామకం

**ఖమ్మం- సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఖమ్మం రూరల్ మండల కన్వీనర్ గా కుంచెపు శ్రీను ను ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు , కార్యదర్శి పల్లపు వెంకన్న , టౌన్ కన్వీనర్ చింతల వెంకన్న , టూటౌన్ కన్వీనర్ కుంచపు కుమార్ , బండారు సురేష్ , రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం , చల్లా హనుమంతు , వల్లెపు సోమరాజు , బత్తుల నాగేశ్వరరావు , తమ్మిశెట్టి వెంకటనారాయణ , బత్తుల తిరుమలరావు , తమ్మిశెట్టి పరశు రాం , పల్లపు గాము , దేరంగుల రామారావు , చల్లా రామకృష్ణ , చల్లా నరేందర్ , చల్లా ఉప్పలయ్య , బత్తుల మంజు , బత్తుల వీరబాబు , సంపంగి మల్లయ్య , ఉప్పతల విజయ్ , వల్లా రాంబాబు , చల్లా మహేష్ , బత్తుల రాజు , రాము , వేముల అంజి , వేముల నాగరాజు , వేముల ఉపేందర్ , తమ్మిశెట్టి బాను , తమ్మిశెట్టి నాగబాబు , కుంచెపు ఉపేందర్ , కుంచపు వీరబాబు , వల్లెపు ఉపేందర్ , పల్లపు వీరబాబు , సంపంగి రాజ , గండికోట పరశురాం , బండారి సురేష్ , కుంచపు శ్రీను , బత్తుల రాజు , దండుగుల గణేష్ , దండుగుల శ్రీను , వేముల ఉపేందర్ , కుంచపు వెంకటేశ్వర్లు , చల్లా రవి , బొంత నాగరాజు , విడగొట్టి వెంకటేశ్వర్లు , కుంచపు కుమార్ , పల్లపు యాదయ్య , సంపంగి మల్లయ్య , బత్తుల వెంకన్న , కొండలు , బత్తుల శ్రీను , రాయల వెంకటేశ్వర్లు , గుంజ వీరబాబు , వేముల దుర్గారావు , చల్లా రాముడు , వేముల వెంకట ప్రసాద్ , వేముల ఉపేందర్ , చల్లా రామారావు , నర్రా సీతారాములు , ఓర్పు నాగేశ్వరరావు , ఓర్పు శ్రీను , సంపత్కుమార్ , గోగుల రాజు , చల్లా సాయిక్రిష్ణ , బండారు వెంకన్న , బండారు నగేష్ , చల్లా సతీష్ , వేముల కోటేశ్వరరావు , సంపంగి వెంకటాచలం , సిహెచ్.నాగేశ్వరరావు , జి.శివ , ఆర్.రవిందర్ , డి.రాములు , జి.నాగేశ్వరరావు , నర్సింహారావు , డి.రాములు , జి.లక్ష్మణ్ , గొడ్డెండ్ల రంగయ్య , రాయల వెంకటేశ్వర్లు , రాయల నరేష్ , శివరాత్రి మల్లయ్య , గోగుల జమలయ్య ఈ కార్యక్రమములో పాల్గొనడం జరిగినది . వడ్డెర సంక్షేమ సంఘం , ఖమ్మం రూరల్ మండల కన్వీనర్ గా కుంచెపు శ్రీను ను నూతనంగా ఎన్నుకోవడం పట్ల సంతోషిస్తూ మరింత ఉత్సాహంగా సంఘం యొక్క కార్యాక్రమాలలో పాల్గొంటూ బడుగు బలహీన వర్గాలలో రాజ్యాధికార చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**





ఏప్రిల్ 2 ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం జిల్లా గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతిని పూలమాల లు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలసాని లక్ష్మీ నారాయణ మాజీ ఎమ్మెల్సీ, అమ రగాని వెంకన్న గౌడ్ (పోలీస్) వడ్డెబోయిన నరసింహారావు గౌడ్, మంద రామారావు, గౌడ్, బండి నాగేశ్వరరావు, బచ్చుల తిరుమలరావు, జలగం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాస్, మరికంటి వెంకట్ గౌడ్, మంద మోహన్ గౌడ్, వినోద్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు వారు మాట్లాడుతూ పాపన్న ఆశయాలను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సంఘం కమిటీ సభ్యులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైద్య విధాన పరిషత్ పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

## - ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (2) :**



హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు, పేషంట్ కేర్ , సెక్యూరిటీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం కల్లూరు ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణతోలి కలిసి ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ కార్మికులతో మాట్లాడారు. నెలకు 12 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న కేవలం 10,500 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందని ఆ తెలిపారు. జీతం కూడా 6 నెలల నుండి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తేలిందన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12090 రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి కల్లూరు లో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 10500 ఇవ్వటం బాధాకరం అన్నారు . త్వరలో వీరి సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల జీతం చాలా తక్కువగా ఉంటుందని వాస్తవానికి కాంట్రాక్ట్ అండ్ ఎబాల్షన్ యాక్ట్ 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల శాలరీలో బేసిక్ ను కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు అన్వయించాలని కానీ ఇక్కడ ఇష్టారీతిన జీతాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. తద్వారా నెలకు 25వేల రూపాయలు రావలసిన వాళ్లు కేవలం 15 వేల రూపాయల మాత్రమే పొందుతున్నారని, కల్లూరు ఏరియా హాస్పిటల్ లో అదికూడా ఇవ్వకపోవడం దారణమన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పిఎఫ్ డబ్బులు కూడా చెల్లించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే మేల్కొని వీరికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రావలసిన జీతాన్ని కూడా వెంటనే మంజూరు చేయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి వేము రాంబాబు, జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్,బీజేపీ తప్పుడు వాగ్దానాలతో యువతను మోసం చేశాయి

## -పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలి

## -యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్తి కోటి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీఆర్ఎస్,బీజేపీ తప్పుడు వాగ్దానాలతో యువత ను మోసం చేశాయని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్తి కోటి అన్నారు.మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బీఆర్ఎస్ రాష్ట్రంలో యువత కు ఉపాధి చూపకుండా పూర్తిగా నిర్వీరం చేశారని ఆరోపించారు.యువత కు జరిగిన అన్యాయం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.పోలింగ్ లో కీలకంగా పని చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బ్రోచర్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా మార్తి కోటి, జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కల నరేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు యాతాకుల శ్రీనాథ్,గొలుసు పవన్,ధారావత్ సంతోష్, కడియాల నరేష్,భూక్య బాలాజీ,షేక్ రఫీ,గండు లింగరాజు,కుక్కల ముఖేష్, గొర్రె మహిత్,అఖిల్,చిలకల లింగయ్య,కాలపొంగు వీరబాబు,బానోతు హీరా,నందిగామ వెంకట్, నాగ సందీప్,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**





గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండల పరిధి లోని పాలడుగు,గోల్లేనపహాడ్ గ్రామాల్లో గల జి.యస్.యస్ డేకేర్ సెంటర్ల లోని 140 మంది నిరుపేద విద్యార్థులకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్,విశ్రాంత ఉపాధ్యాయుడు వనమా చిన్న సత్యనారాయణ చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు.అనంతరం గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.ఇలాంటి కార్యక్రమం లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ల ఇన్చార్జులు మోదుగు వినోద్ కుమార్,గంజి రోజమ్మ సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి,సుందరరావు డే కేర్ సెంటర్ టీచర్లు రాజేష్,ప్రశాంతి, ఆయా మణి స్థానిక గ్రామస్తులు పలువురు పాల్గున్నారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## -డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, ఎస్సై షాకీర్





**కల్లూరు ఏప్రిల్02(సూర్య న్యూస్):**
కల్లూరు బస్టాండ్ నందు ఆర్టీసీ సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో మంగళవారం 60 రోజులపాటు ప్రయాణికులకు అందించే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ యువ రాజ్యలక్ష్మి, స్థానిక ఎస్సై షాకీర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు గత రెండు సంవత్సరాలుగా ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు .దీనిలో భాగంగా మంగళవారం ఈ సంవత్సరం ప్రయాణికులకు దాతల సహకారంతో 60 రోజులపాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పించినట్లు ఆమె తెలిపారు . మొదటి సంవత్సరం 30 రోజులపాటు పంపిణీ చేశామని, రెండవ సంవత్సరం 50 రోజులపాటు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు, మూడో సంవత్సరం 60 రోజులు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు ఆమెది సందర్భంగా వివరించారు.మొదటి రోజు ఆర్టీసీ సత్తుపల్లి డిపో కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాష 200 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. సత్తుపల్లి డిపో పరిధిలో ఏ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా కల్లూరు ప్రాంతవాసులు ముందుకు వచ్చి తమదాత్రత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని అన్నారు. గత రెండేళ్లుగా వేసవిలో ప్రయాణికులకు కూలింగ్ వాటర్ తో పాటు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. స్థానిక ఎస్సై షాకీర్ మాట్లాడుతూ దాతలు తమ దాతలు చాటుతూ ప్రయాణికులు అందరికీ ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేదని కొత్త సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ చేయడం సంతోషించదగిన విషయమని అన్నారు. దాతలు వారి పుట్టినరోజులు, పెండ్లి రోజులు సందర్భంగా ప్రయాణికుల మధ్య జరుపుకోవడం సంతోషకరమని అన్నారు . అనంతరం ఎస్ఐ షాకీర్ ను డిపో మేనేజర్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా, సేఫ్టీ డ్రైవర్ రెడ్డి, ట్రాఫిక్ గైడ్ వెంకటేష్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

**- నాన్న లే , అంటూ పిలుపుతో బరువెక్కిన గుండెలు**

**- తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో పూర్తయిన శ్రీను అంత్యక్రియలు**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (2) :**
మండల పరిదిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో సోమ వారం మృతి చెందిన శ్రీను అంత్య క్రియలు మంగళవారం పూర్త య్యాయి. మృతుడి పెద్ద కుమార్తె దివ్య జ్యోతి తండ్రికి తలకొరివి పెట్టింది. తండ్రి దహన సంస్కారాల కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు కూతుర్లు నాన్న అంటూ పిలిచిన పిలుపులతో ప్రతి ఒక్కరి హృదయాలు బరువెక్కాయి. చిన్న వయసులోనే తండ్రిని దూరం చేసుకున్న చిన్నారులను ఓదార్చడం గ్రామస్తుల తరం కాలేదు. తండ్రి రాడని ,ఇక లేడని చిన్నారులు రోదిస్తుండడంతో ప్రతి ఒక్కరి కన్నులు చెమ్మగిల్లాయి. అందులో బాగంగా శ్రీను బౌతిక ఖాయాన్ని బ్యాండ్ మేళాలు,వూరేగింపు , ప్రార్థనలు నడుమ కడసారి శ్రీను అంతిమ యాత్ర కొనసాగింది.

# ఘనంగా పున్నాగ పూలు పుస్తకాన్ని ఆవిష్కరించిన

## -జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ

## - పుస్తక సంపాదకులు కోండ్రు బ్రహ్మం కు పలువురి ప్రశంశలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బాలసాహిత్య వేదిక కన్వీనర్ కోండ్రు బ్రహ్మం సంపాదకత్వంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సి కాలనీ బాలబాలికలచే రాయబడిన కథల సంకలనం పున్నాగ పూలు పుస్తకాన్ని డిఇఓ సోమశేఖర శర్మ ఆవిష్కరంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగిన సృజనను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల ఈ కృషి విస్తృతంగా జరుగుతోందన్నారు. పుస్తక సంపాదకులు కోండ్రు బ్రహ్మం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు ను దాతలు పూనాటి వెంకటేశ్వర్లు, నారాయణరావు లను అభినందిస్తున్నానన్నారు. ప్రపంచ పిల్లల పుస్తక దినోత్సవం ఆవిష్కరణ జరగడం గొప్ప విషయమన్నారు. కథలంటే పిల్లలకు చాలా ఇష్టమని, ఇందులో వారి ఊహాశక్తి అద్భుతంగా ఉందని అన్నారు. 39 మంది బాలబాలికలు కథలు రాయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తొలుత కవిత్వ సంకలనం తొలిజల్లు, ఇప్పుడు కథల సంకలనం పున్నాగ పూలు రావడం చాలా హర్షనీయమన్నారు. మరిన్ని సంకలనాలు ఈ పాఠశాల నుండి రావాలని ఆశిస్తూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని ప్రముఖ బాలసాహితీ వేత్త కన్నెగంటి వెంకటయ్య సమీక్ష చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు కొమ్మవరపు కృష్ణయ్య,గద్దపాటి శ్రీనివాసు, షఫీ, సుజాత, కొల్లు వెంకటేశ్వరరావు, జాషువా సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, టీజీవో నాయకులు నయీమ్ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యా, తిరుపతమ్మ, శ్రీదేవి, వై వి ,శశికళ ,కమల ,ఉస్మాన్ అలీ, శ్రీరామ్మూర్తి, జయపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఏకి పామాయిల్ రైతులు వినతి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
సత్తుపల్లి నియోజకవర్గం వేంసూర్ మండలం లోని కల్లూరుగూడెం గ్రామం లో పామాయిల్ ఫ్యాక్టరీ ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలని కోరుతూ వేంసూర్ మండల పామాయిల్ రైతులు ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కి మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వేంసూర్ మండలంలోని సుమారు 2,000 మంది పామాయిల్ రైతుల ప్రయాణ సౌకర్యార్థం , పామాయిల్ రైతులు అభివృద్ధి కొరకు నూతన పామాయిల్ ఫ్యాక్టరీని తెలంగాణ ప్రభుత్వం, ఖమ్మం జిల్లా మంత్రివర్యులు బట్టి,తుమ్మల, పొంగులేటిల దృష్టికీ తీసుకువెళ్లి పామాయిల్ ఫ్యాక్టరీ అనుమతులు తీసుకువచ్చి వేంసూరు మండలం అభివృద్ధి కీ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పామాయిల్ ఫ్యాక్టరీని నూతన ఆధునీకరణ పరిజ్ఞాన పరికరాలుతో నిర్మాణం చెప్పట్టటం వలన కాలుష్యం నివారించవచ్చుని, రైతులకు అన్ని విధా లుగా సహకారముంటుందని,రైతుల సలహాలు,సూచనలు పాటిస్తూ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు.ఈ కార్యాక్రమంలో వేం సూరు మండల అద్యక్చుడు చంద్రశేఖర్ రెడ్డి,జల్లి జగన్మోహన్ రావు ,సోమిరెడ్డి,శ్రీనివాసరెడ్డి, గడిపర్తి శ్రీను,అట్లూరి సత్యనారాయణ రెడ్డి, ఇమ్మనేని ప్రసాద్,దొడ్డా శ్రీనివాస రావు,చల్లగుండ్ల నర్సింహరావు, నారాయణవరపు శ్రీనివాస్, భరత్,దిలీప్,అజయ్, మహేష్ పాల్గొన్నారు.

# చెన్నారావు కుటుంబానికి సండ్ర పరామర్శ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిదిలోని రామనగరం గ్రామానికి చెందిన దండు చెన్నరావు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు ,మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య వారి నివాసానికి వెళ్ళి చెన్నారావు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. సండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు , దొడ్డా శంకర్ రావు ,శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి ,గ్రామశాఖ అధ్యక్షడు మోటపోతుల నాగేశ్వరరావు,వెంకటేశ్వరరావు, నాగబత్తిని చంటి,పిల్లి నాగేశ్వరరావు,సురేష్ తదితురులున్నారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే చంద్రాయ పాలెం ఘటన

## – ఏకపక్షంగా పోలీసులపై దాడి జరగలేదు
## – సీ.పీ.ఐ. (ఎం.ఎల్) జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలం చంద్రాయపాలెం భూ సమస్య పరిష్కారించడంలో ప్రభుత్వ వైఫల్యం వల్లే పోలీసులపై దాడి ఘటన జరిగిందని సీ.పీ.ఐ. (ఎం.ఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు ఆరోపించారు. అనుకోని సంఘటనను సాకుగా తీసుకొని గ్రామాల్లో పోలీసులు దౌర్జన్యం చేసి ఆదివాసీలను చిత్రహింసలకు గురిచేసి జైళ్ళల్లో నిర్భంధించడం అన్యాయమన్నారు. మంగళవారం పట్టణంలోని నీలం రామచంద్రయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులపై దాడి ఘటన ఏకపక్షంగా జరగలేదని, సత్తుపల్లి సి.ఐ ఓ గిరిజన యువకుని వద్ద ఉన్న సెల్ ఫోన్ ని లాక్కొని, గల్లా పట్టుకుని అరెస్ట్ చేసే ప్రయత్నం చేయడం వల్లనే పోలీసుల పట్ల అనుమానం వచ్చిందని. దీంతో పోలీసులు ఒకే వర్గానికి కొమ్ము కాస్తున్నారనే అనుమానం తమకు కలగడం వల్లే దాడికి ప్రయత్నం చేసినట్లు గిరిజనులు తమకు వెల్లడి చేశారన్నారు.ఘర్షణ జరిగే వాతావరణం ఉన్న సందర్భంలో తీసుకునే జాగ్రత్తలు పోలీసులు ఎందుకు తీసుకోలేదని ,పోలీసుల తప్పిదం వల్లనే ఇటువంటి ఘటన జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, బాసారం ప్రాంతాలలోని పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న వేలాది ఎకరాల రెవెన్యూ భూములకు పట్టాలివ్వకుండా ఫారెస్ట్ లో కలుపుకోవడం వల్లే ఇటువంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. కోనేరు రంగారావు సిఫారసులు ప్రకారం సుమారు 60 లక్షల ఎకరాల




భూములు ఫారెస్ట్ లో కలిసి ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న 16 లక్షల ఎకరాలకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాల్సి ఉండగా , కేవలం నాలుగున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి కే.సీ.ఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకుందని మండిపడ్డారు.ఉన్నతాదికారులు దాడి విషయంలో నిజా,నిజాలను వెలికితీసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, డివిజన్ నాయకులు కోర్స వెంకటేష్, మండల నాయకులు నడికుదురు భాస్కర్ పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

## –ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో బహుజనులు, గౌడ సంఘం పెద్దలు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేముల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం పెద్దలు వంగా గిరిజాపతి, విఠల్రావు, మల్లెల శ్రీను, పులిచెర్ల నాగ ప్రసాద్, వంగా దామోదర్, బజ్జూరి నాగేశ్వరావు వంటి పలువురు వక్తలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజనులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మొగలుల నిరంకుశ పాలనకు ఎదిరించి 300 సంవత్సరాల క్రితమే బహుజనుల రాజ్యాన్ని స్థాపించిన వీరుడని అన్నారు. సామాన్యుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలుల అరాచకాలను ఎదిరించి తన గీత కత్తినే ఆయుధంగా 12 వేల మంది సైన్యాన్ని తయారుచేసి గెరిల్లా యుద్ధంతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని ఏడు నెలలు పరిపాలించాడని తెలిపారు. భువనగిరి కోటను రాజధానిగా 30 సంవత్సరాలు పరిపాలించిన బహుజనుల చక్రవర్తి సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ అని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ముందుకు నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించేవిధంగా కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. బహుజనులంతా కలిసి ఏకతాటిపై నిలిచి బహుజన సమాజ స్థాపనే ఆయనకు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల పెదబాబు రావు, వంగ చిన్న పండు, మిద్దె స్వామి, వంగా చెన్నారావు, వంగా రాంబాబు, గాయం తిరుపతిరావు, షేక్ అబ్దుల్లా, తడికమల్ల చిరంజీవి, భుఖ్య ప్రసాద్, జిల్లెల్ల శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి

## – నివాళులు అర్పించిన పెనుబల్లి గౌడ సంఘ నేతలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి, తాళ్లపంట, గంగాదేవి పాడు, వియ్యం బంజర్ గ్రామాల్లో గౌడ సోదరులు, బహుజనులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి గ్రామ గౌడ సంఘ నాయకులు పెద్దలు కలిసి సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొగలుల నిరంకుశత్వాన్ని ఎదిరించి బహుజనుల రాజ్యం స్థాపించి పాలించిన మొదటి బహుజన వీరుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ అని కొనియాడారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి గ్రామ గౌడ సంఘ నాయకులు బొర్ర మల్లయ్య, వెలువల పుల్లయ్య, బొర్రా వెంకటేశ్వర్లు, వంగా రాములు, వేముల రవికుమార్, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఎన్ వి కె ప్రసాద్, మల్లెల రాజా, చీపు వెంకటేశ్వరరావు, చీపు నరసింహారావు, చిలక బత్తుల చెన్నారావు, జిల్లెల్ల నరసింహస్వామి, పొట్లపల్లి కృష్ణ, బొర్రా రవి,చిలక బత్తుల నరసింహ, రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురై యువ రైతు మృతి

## – పొలంలో కాటు వేసిన పాము , – ఆగిన మేన కోడలు వివాహం







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం పార్థసారథి పురంలో విషాదం నెలకొంది. కుంజా శివ (30) అనే యువరైతు తన పొలంలో పాము కాటు గురై మృత్యువాత చెందాడు. 3 వతేది బుధవారం జరగవలసిన మేనకోడలు వివాహం ఆగి పెళ్లి ఇంట తీవ్ర విషాదం నెలకుంది. పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామానికి చెందిన మృతుడు కుంజా శివ తన సొంత ఐదు ఎకరాల పొలంలో వరి పంట వేశాడు. సోమవారం పొలానికి నీళ్లు పెట్టేందుకు పొలంలో మోటార్ వేసి ఇంటికి వచ్చాడు. సోమవారం రాత్రి సమయంలో మోటరు బంద్ చేసి వద్దామని పొలానికి వెళ్ళాడు. నీళ్ల మోటారు ఆపి దుగం మీద నడచి వస్తుండగా రెండు సార్లు పాము కాటుక గురి అయ్యాడు. కాటు వేసిన పాముని గుర్తించి కొట్టి చంపాడు. అనంతరం త్వరగా ఇంటికి వచ్చే క్రమంలో కొంత దూరం నడిచి విష ప్రభావంతో అక్కడే కుప్పకూలి పోయి మృతి చెందాడు. పొలం వద్దకి వెళ్ళినవాడు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అదే వీధిలో ఉన్న అక్క ఇంట పెళ్లి పనుల్లో ఉన్నాడేమోనని ఆరాతీయగా అక్కడ లేకపోవడంతో పోలం వద్దకు వెళ్లి చూడంతో పొలంలో విగత జీవుడై కనిపించాడని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. పొలానికి నీరు పెట్టి వస్తానని చెప్పి వెళ్లిన శివ మిగత జీవుడై కనిపించటం మరుసటి రోజే తన చేతుల మీదుగా జరగాల్సిన పెళ్లి ఆగిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడికి భార్య, మూడు, రెండు సంవత్సరాల ఇద్దరు కుమారులు ఉన్నారు. కుంజా శివ మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

# గండగలపాడు గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలి

## –డంపింగ్ యార్డ్ పినపాక బ్రిడ్జి క్రింది నుండి పూర్తిగా ఎత్తివేయాలి
## –వైరా కమీషనర్ వేణుకి వినతి

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరారోడ్డు అక్రమాలు తొలిగించాలి అని, నిర్మాణం మధ్యలో నిలుపుదల



చేసిన సిసి రోడ్లు పూర్తి చేయాలి అని, పినపాక బ్రిడ్జి క్రింది నుండి డంపింగ్ యార్డ్ పూర్తిగా ఎత్తివేయాలి అని సిపిఎం గండగలపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైరా మున్సిపాలిటీ కమీషనర్ వేణు కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ సిసి రోడ్లు నిర్మాణం పేరుతో ఉన్న రోడ్డు మీద కంకర రాళ్ళ పోసి నెలలు గడుస్తున్నా పూర్తి చేయడం లేదని అన్నారు, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెంపాటి రామారావు, శాఖ కార్యదర్శి గుమ్మా నరసింహారావు,ఇమ్మడి సుధీర్, సంక్రాంతి కృష్ణమూర్తి, పల్లె బోయిన కృష్ణ,పుచ్చకాయల రామయ్య, కిన్నెర మోతీ,చిత్తారు మురళి, ఇమ్మడి రామారావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

